
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS

డైరెక్టర్: బి.వి. త్రినాథ్ యాదవ్ M.A, M.Ed, M.Phil, L.L.B



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 270 | ది. 4-1-2026 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 270 | Date : 4-1-2026 | Sunday | Pages : 8 | Rs.1/- |


## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇది ఘనమైన ఆరంభం: సీఎం చంద్రబాబు

**పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీకి అగ్రస్థానం**

- బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికలో వెల్లడైన గణాంకాలు
- దేశంలోని మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకి



**అమరావతి, జనవరి 3 (వార్తాప్రభ) :** పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల కాలానికి (ఏప్రిల్-డిసెంబర్ 2025) దేశవ్యాప్తంగా వచ్చిన మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో ఏపీ ఏకంగా 25.3 శాతం వాటాను దక్కించుకుంది. ఈ విషయాన్ని బ్యాంక్ ఆఫ్ బరోడా తన తాజా ఆర్థిక నివేదికలో వెల్లడించింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (CMIE) డేటా ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. ఈ మేరకు ఫోర్బ్స్ బిజినెస్ మేగజైన్ ఓ కథనం వెలువరించింది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర ప్రజలకు శుభవార్త అని, కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వ ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు. ::ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభవార్త, కొత్త సంవత్సరానికి ఘనమైన ఆరంభం. మా ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల ప్రభావాన్ని, ప్రత్యేకించి, సకాలంలో మరియు పారదర్శకంగా ప్రోత్సాహకాల పంపిణీ కోసం ఎస్క్రో-ఆధారిత యంత్రాంగాన్ని ప్రవేశపెట్టడం, అలాగే స్పష్టమైన, రంగాల వారీ విధానాలను ప్రవేశపెట్టడం వంటి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కార్యక్రమాల ప్రభావాన్ని ఇది ప్రతిబింబిస్తుంది:: అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంపై నమ్మకముంచి పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన ఇన్వెస్టర్లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక ప్రకారం, ఈ తొమ్మిది నెలల్లో దేశవ్యాప్తంగా మొత్తం రూ.26.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్ తర్వాత ఒడిశా (13.1 శాతం), మహారాష్ట్ర (12.8 శాతం) రాష్ట్రాలు తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఈ మూడు రాష్ట్రాలు కలిపి దేశంలోని మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో 51.2 శాతం వాటాను ఆకర్షించడం గమనార్హం.

## దశాబ్దకాలం తర్వాత తెలంగాణలో దక్కిన విజయం ఇది

- స్థానిక సంస్థల్లో మీరు వేసిన అడుగు చాలా పెద్దది
- పంచాయతీల నుంచి మన అభివృద్ధి ప్రస్థానం మొదలుపెడదాం
- తెలంగాణకు బలమైన యువ నాయకత్వం అవసరం ఉంది
- మీ విజయం బలమైన మార్పుకి నాంది కావాలి
- తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులతో సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్





**హైదరాబాద్, జనవరి 3 (వార్తాప్రభ) :** "తెలంగాణ ప్రజలకు కొత్త నాయకత్వం కావాలి. పంచాయతీల నుంచి మన అభివృద్ధి ప్రస్థానం మొదలుపెడదాం. సర్పంచులు, వార్డు మెంబర్లుగా విజయం సాధించి.. మీరంతా చాలా పెద్ద అడుగు వేశారు. ఎంత పెద్ద ప్రయాణం అయినా ఒక్క అడుగుతోనే మొదలు పెడతాం. ఈ రోజు మీరు వేసిన అడుగు సరికొత్త మార్పుకు నాంది కావాలని కోరుకుంటున్నాన"ని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పోటీ చేసిన సంఖ్యలో 50 శాతం విజయం సాధించడం అభినందనీయమన్నారు. జనసేన పార్టీ మద్దతుదారులుగా విజయం సాధించిన ప్రతి ఒక్కరూ మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. శనివారం కొండగట్టు పర్యటనలో భాగంగా ఇటీవల తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున సర్పంచులు, వార్డు మెంబర్లుగా విజయం సాధించిన అభ్యర్థులు, బరిలోకి దిగిన అభ్యర్థులతో సమావేశమయ్యారు. పార్టీ నుంచి గెలుపొందిన ప్రతి అభ్యర్థికి పేరు పేరునా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరపున విజయం సాధించారు. మీరు మొదలుపెట్టిన ప్రయాణం కీలకమైనది. నేను పార్టీ పెట్టడానికి నాలో చైతన్యం నింపింది, నాకు ధైర్యం ఇచ్చింది తెలంగాణ నేల. నాకు తెలంగాణ పోరాట స్ఫూర్తి అంటే చాలా ఇష్టం. నేను ఇక్కడి నుంచి ఏమీ ఆశించడం లేదు. మన దేశం, మన తెలుగు నేలకు జనసేన పార్టీ తరపున చేయగలిగిన సేవ కలసికట్టుగా చేద్దాం. తెలంగాణలో పుట్టిన పార్టీ మనది. ఇక్కడ ప్రజలకు అండగా నిలుద్దాం.

**తెలుగు ప్రజల ఐక్యత కోసం కలిసి పని చేద్దాం..** తెలంగాణకు బలమైన యువ నాయకత్వం అవసరం ఉంది. మీ స్థాయి, మీ ప్రాంతాన్ని బట్టి పోరాటం చేయండి. మీరంతా సైద్ధాంతిక బలంతో సహజంగా ఎదగాలని కోరుకుంటున్నాను. ఒక సిద్ధాంతం ఆధారంగా ఎదిగిన వారిని విభేదించడం కష్టం. అది నేను ప్రాక్టికల్ గా చేసి చూపాను. రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాలు విభిన్నంగా ఉంటాయి. తెలంగాణ నేల నాకు పోరాట శక్తి ఇచ్చింది. రాజకీయాల్లో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తట్టుకున్నాను అంటే తెలంగాణ అమరవీరులు ఇచ్చిన స్ఫూర్తే కారణం. రజాకార్ల మీద వారు చేసిన సుదీర్ఘ పోరాటం నుంచి ఎంతో స్ఫూర్తి పొందాను. సమయం ఇవ్వగలిగితే రాజకీయాల్లో మంచి స్థాయికి చేరుకోవచ్చు. 53 మంది విజయం సాధించారు. దశాబ్ద కాలం తర్వాత తెలంగాణలో దక్కిన విజయం ఇది. మీ అందరికీ ఆ కొండగట్టు ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలి. అందరికీ మంచి భవిష్యత్తు ఉంటుంది. రెండు తెలుగు రాష్ట్రాలూ క్షేమంగా ఉండాలి. తెలుగు రాష్ట్రాల ప్రజల ఐక్యత కోసం కలసి పనిచేద్దాం" అన్నారు. ఈ సమావేశంలో పార్టీ తెలంగాణ ఇంఛార్జ్, టీటీడీ ఎల్.ఎ.సి. ఛైర్మన్ శంకర్ గౌడ్, పార్టీ ఉపాధ్యక్షులు, టీటీడీ బోర్డు మెంబర్ శ్రీ బి. మహేందర్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, పార్టీ నాయకులు రాధారం రాజలింగం, ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, ఆర్.కె. సాగర్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల్లో చైతన్యం మరింత పెరగాలి - గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రొండి కృష్ణా యాదవ్



**పెడన,జనవరి 3 (వార్తాప్రభ) :** యాదవులలో చైతన్యం మరింత పెరగాలని ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొండి కృష్ణా యాదవ్ పిలుపునిచ్చారు. పెడన నియోజవర్గం యాదవ సంఘం సమావేశం గురువారం నాడు పట్టణంలోని మార్కెట్ యార్డు ప్రాంగణంలో జరిగింది. ఏపిఎంపీఏ కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టి కృష్ణ ప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణా యాదవ్ మాట్లాడుతూ యాదవ సామాజిక వర్గానికి రాజకీయ పార్టీలు పదవుల కేటాయింపుల్లోమరింత ప్రాధాన్యతను పెంచవలసిన అవసరం ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ సామాజిక వర్గం ప్రాతినిధ్యం పార్టీలకతీతంగా గణనీయంగా పెరగాలన్నారు. పిల్లలకు చదువులు చెప్పించే విషయంలో రాజీ లేకుండా వ్యవహరించాలని ఆయన సూచించారు. మచిలీపట్నం దివ్య శంకర్ సూపర్ స్పెషాలిటీ వైద్యులు మరో ముఖ్య అతిథి అయిన జడ్డు శంకర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో వైద్య రంగంలో కూడా యాదవ సామాజిక వర్గం వారి ప్రాధాన్యత పెరిగింది అన్నారు. పెడన నియోజవర్గానికి చెందిన యాదవులు వైద్యం కోసం తన దగ్గరకు వస్తే వారికి రాయితీ తో కూడిన వైద్యం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రముఖ న్యాయవాది మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లపోతు అంకరాజు మాట్లాడుతూ న్యాయ కోసం తన దగ్గరకు వచ్చే వారికి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. భవిష్యత్తులో కృష్ణ యాదవ్ కు రాజకీయంగా ఉన్నతమైన పదవి లభించాలని వక్తలు అందరూ ఆశించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. పెడన గూడూరు బంటుమిల్లి కృత్తివెన్ను మండలాల నుంచి యాదవులు అనుకున్న దానికంటే ఎక్కువ సంఖ్యలోనే హాజరయ్యారు. సంఘ సమావేశం నిర్వహణలో ప్రముఖ పాత్ర పోషించిన బంటుమిల్లి కి చెందిన కొలుసు చందు యాదవ్ తో పాటు నాలుగు మండలాల యువజన సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన యువజన సంఘ నాయకులను కృష్ణ యాదవ్ ఘనంగా సత్కరించారు. అలాగే అతిథులను కూడా నిర్వాహకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు దండుబోయిన గణేష్ బోయిన నాగరాజు నూనె కళ్యాణ్ కుందేటి శివ అరెపు సత్యనారాయణ లంకపల్లి మల్లేష్ బోడావుల గాంధీ మాగంటి గంగరాజు కుందేటి రమేష్ గౌరీ వాసు జాజుల మహేష్ కన్నెపోటి సాయికిరణ్ గంగుమోలు శివన్నారాయణ మెరుగుమాల వెంకటేశ్వరావు ఆరెపు రామరాజు చేవూరి విజయ్ కుమార్ లోయ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో తెలుగే ప్రతిధ్వనించాలి: స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

- అమరావతి వేదికగా జరిగిన 3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో స్పీకర్ ఉద్ఘాటన



**అమరావతి,జనవరి 3 (వార్తాప్రభ) :** చట్టసభల్లో తెలుగు భాష వినిపించాల్సిన ఆవశ్యకత వున్నదని గౌరవ స్పీకర్ చింతల అయ్యన్నపాత్రుడు గారు అన్నారు. గుంటూరు సమీపంలోని అమరావతి శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సిటీ వేదికగా, ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో జరుగుతున్న '3వ ప్రపంచ తెలుగు మహాసభల'లో శనివారం సాయంత్రం జరిగిన ఆంధ్ర శ్రీ పూర్ణకుంభ పురస్కారాల సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. పార్లమెంటులో అనువాద పరికరాలు అందుబాటులో ఉన్నందున, ఎంపీలు తెలుగులోనే మాట్లాడాలని సూచించారు. తాను ఏపీ అసెంబ్లీ స్పీకర్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సభలో అందరూ తెలుగులోనే మాట్లాడాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశానని తెలిపారు. ఎమ్మెల్యేల ప్రశ్నలకైనా, మంత్రుల సమాధానాలకైనా తెలుగు భాషనే వినియోగించాలని నిబంధన విధించినట్లు వెల్లడించారు. మనం తెలుగు వాళ్ళమని, తెలుగు బిడ్డలమని గర్వంగా చెప్పుకోవాలని పిలుపునిచ్చారు. నేటి సమాజంలో పాశ్చాత్య పోకడలు పెరిగిపోతున్నాయని అయ్యన్నపాత్రుడు ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 31న సంబరాలు జరుపుకుంటు న్యూ ఇయర్' చెప్పుకోవడాన్ని ఎంజాయ్‌మెంట్‌గా భావిస్తున్నారని, కానీ మన అసలైన పండుగలైన సంక్రాంతి, ఉగాది విశిష్టతను మర్చిపోతున్నారని విమర్శించారు. కుటుంబ వ్యవస్థకు, క్ష్మలకు, పెద్దలకు గౌరవం ఇవ్వడం మన సంప్రదాయమని, ఆ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. పిల్లలకు ఆంగ్లం అవసరమే కానీ, ఉద్యోగాల కోసం ఇంగ్లీష్ నేర్చుకుంటూ అమ్మలాంటి తెలుగు భాషను విస్మరించవద్దని తల్లిదండ్రులకు హితవు పలికారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION), VIJAYAWADA

E.P. 88 OF 2023

In

O.S. No. 93 OF 1998

Between :-

Panuganti Venkata Sai Durga @ Laila ... DECREE HOLDER

AND

Chirravuri Venkata Rao (Died) And Others ... JUDGMENT DEBTORS

To,

27. Parikella Rajeswaramma, Wife of Krishna Rao, Jagannadhapuram, Kankipadu Mandal, Krishna District.
39. Parikella Visweswara Rao Son of Parikella Krishna Rao, Jagannadhapuram, Kankipadu Mandal, Krishna District.
40. Parikella Madhu, Son of Parikella Krishna Rao, Jagannadhapuram, Kankipadu Mandal, Krishna District.

The above numbered case is posted to Issue Notice in the above E.P. 88/2023 to the Judgment Debtors 27, 39 and 40 by way of Paper Publication. The above 27, 39 and 40 Judgment Debtors should appear before the Honourable Court on 09-01-2026 at 10-30 A.M. and file their Counters if, any. Else the 27, 39 and 40 Judgment Debtors will be decided exparte, and the matter will be decided expertly.

**K. Jogeswara Rao**
Advocate for Decree Holder
D.No. 29-1-10, Seshadri Sastry Street, Governorpet, Vijayawada-2
Mobile : 9393434471.
3-01-2026

## స్త్రీ జాతికి దీపమై వెలుగు చూపిన సావిత్రిబాయి పూలే

- న్యాయమూర్తుల సమక్షంలో బి.బి.ఐ.లో ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మ దిన వేడుకలు





**విజయవాడ లీగల్, జనవరి 3 (వార్తాప్రభ) :** ప్రిన్సిపల్ జిల్లా జడ్జి శ్రీ గుట్టల గోపి గారు బెజవాడ బార్ అసోసియేషన్ కు విచ్చేసి రెండవ దినపు జిల్లా జడ్జి శ్రీ ఏ సత్యానంద్ తో కలిసి కేకును కట్ చేసి న్యాయమూర్తులకు, న్యాయవాదులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బెజవాడ బార్ అసోసియేషన్ లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా బెజవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎ కె బా బాష మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా కూడా జరుపుకుంటారని, ఆమె తొలి మహిళా టీచర్ గా స్త్రీ జాతికి దీపమై దారిని చూపించినారని, ఆమెలానే క్ష్మలందరూ అన్ని రంగాల్లో ముందుండి విజయం సాధించాలని కోరారు. అదేవిధంగా విజయవాడ న్యాయవాదులు అందరి తరపున అధ్యక్షులవారు జిల్లా జడ్జి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి శ్రీ కె.వి రంగారావు , గవర్నింగ్ బాడీ, పత్తికొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు శ్రీ వై మధుబాబు మరియు పత్తికొండ బార్ సభ్యులు మరియు సీనియర్, జూనియర్ న్యాయవాదులు హాజరైనారు.

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు పాత్రికేయులు

- సద్ విమర్శనాత్మకమైన కథనాలను ప్రచురిస్తున్న "వార్తప్రభ" వారికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే
- "వార్తప్రభ" 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,జనవరి 3 (వార్తాప్రభ) :** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్న పాత్రికేయ మిత్రులు అభినందనీయులు అని ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కొనియాడారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రముఖ దినపత్రిక వార్తా ప్రభ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న భారత రాజ్యాంగ 'లోని నాలుగోవ స్తంభం గా పిలువబడుతున్న పాత్రికేయుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. సద్ విమర్శనాత్మకమైన కథనాలను ప్రచురిస్తున్న ప్రముఖ దినపత్రిక ::వార్త ప్రభ:: యాజమాన్యానికి, పాత్రికేయ మిత్రులకు మరియు సిబ్బందికి ఈ సందర్భంగా సౌమ్య శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏచూరి రాము, వీరంకి వీరస్వామిన్, దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ మనబోతుల శ్రీరామ్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనా రాయణ 3,6,9,16, వార్డుల ప్రెసిడెంట్లు షేక్ హానీఫ్, ఇమామ్, కృపారావు, బాబురావు, నరసింహారావు, పట్టణ పార్టీ నాయకులు షేక్ అసిన్ భాష, జగదీష్ మరియు వార్త ప్రభ సీనియర్ రిపోర్టర్ తోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల ఉత్సవం




**తిరువూరు,జనవరి 3 (వార్తాప్రభ) :** తిరువూరు శ్రీవాహిని ఇంజ నీరింగ్ కళాశాలలో తిరువూరు బాలోత్సవం 4వ పిల్లల పండు గను ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ప్రారంభించారు. విద్యార్థుల్లో దాగివున్న ప్రతి భను వెలికితీయడానికి బాలో త్సవం ఎంతో దోహ దపడు తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల స్థాయి నుంచి విద్యార్థులకు వివిధ రకాల ఆటలు, పాటలు, డాన్సు పోటీలతో పాటు, మట్టితో బొమ్మల తయారీ, క్విజ్, వ్యాసరచన, కోలాటం వంటి పోటీలు నిర్వహించి వారిలోని కళా నైపుణ్యాలను, తెలివి తేటలను బయటకు తీయించటం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ పోటీలు సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగుతాయని బాలోత్సవం ప్రధాన కార్యదర్శి ఎం.హరికృష్ణ తెలిపారు.

# సంస్కర్త సావిత్రిబాయి పూలే కు ఘన నివాళి



**విజయవాడ,జనవరి 3 (వార్తాప్రభ) :** మహిళల హక్కులు కోసం, బీసీల్లో,మహిళల్లో విద్యావ్యాప్తికి, బాల్య వివాహాలు,సతీసహగమనం మొదలగు సామాజిక సమస్యపై అలుపెరుగని పోరాటం చేసిన దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలు మహనీయులు సావిత్రి భాయి పూలే 195 వ జయంతి సందర్భంగా విజయవాడ మధురా నగర్లో బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీసీ నేతలు ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు జోగి నాగేశ్వరరావు గౌడ్, విజయవాడ నగర అధ్యక్షులు పి.వి.ఎల్. ఎన్. రాజు, మాజీ కార్పొరేటర్ పిల్లి లక్ష్మీ తులసి,అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, ముప్పా శ్రీనివాసరావు, దేవినేని శివాజీ తదితరులు పాల్గొన్నారు

# చింతపాడులో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు





**కైకలూరు,జనవరి 3 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతపాడు నందు శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉపాధ్యాయులు విద్యార్థులు వారి ప్రసంగాల ద్వారా భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయినా శ్రీమతి సావిత్రిబాయి పూలే గారి గురించి చక్కగా మాట్లాడటం జరిగింది. అందరూ కూడా సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర ఆవిడ ఆదర్శ కార్యక్రమాలు క్ష్మలకు అక్షరాస్యతా కార్యక్రమం సాధించిన క్ష్మలను చైతన్య పరిచి సమాజంలో క్ష్మల వెనుకబాటు తనాన్ని ప్రశ్నిస్తూ ఆమె ఉన్నతగా చదివి భర్త జ్యోతిరావు పూలే గారి ప్రోత్సాహంతో మొదటి ఉపాధ్యాయురాలుగా మహిళా మణులు అందర్నీ అక్షరాస్యలు చేసే ఉద్యమంలో మొట్టమొదటిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# లక్ష్య సాధనతో నేటి విద్యా విధానం: డాక్టర్ కాదా





**కాకినాడ,జనవరి 3 (వార్తాప్రభ) :** నేటి తరంతో పాటు రానున్నతరాన్ని విలువలతో కూడిన వ్యక్తులుగా తీర్చిదిద్దడంలో పేరెంట్స్ పాత్ర ప్రధానంగా ఉంటుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు సత్య స్కాన్ అధినేత డాక్టర్ కాదా వెంకటరమణ అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఐఎంఏ కాకినాడ చాప్టర్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా అందరూ కలిసి ఘనంగా సత్కరిం చారు ఈ సందర్భంగా డాక్టర్ కాదా వెంకటరమణ మాట్లాడుతూ నేటి విద్యా విధానం లక్ష్యంగా కొనసాగుతోందని అన్నారు.దీని వల్ల మానసిక పరిస్థితి సరిగా లేక ఆలోచనా విధానం స్వతంత్రంగా వుండడమే అనేక సమస్యలకు కారణ మారుతోందని అన్నారు. పేరెంట్స్ పిల్లలతో కలిసి ప్రయాణం చేయవలసిన అవసరం ఉందని ఆ సమయంలో వారి ఆలోచన విధానం గ్రహించేందుకు అవకాశం ఉంటుందని డాక్టర్ కాదా వెంకటరమణ అన్నారు. పిల్లల కోసం తమ జీవితాన్ని త్యాగం చేసి వాళ్ళ అభివృద్ధికి ఎంతో పాటు పడ్డామన్న ఆలోచన విధానం వారి నుండి తిరిగి ఆశించే క్రమంలో వృద్ధాశ్రమాలకు చేరుతున్నారన్న ఆవేదన ను ఆయన ప్రస్తావించారు. కుటుంబ వ్యవస్థలో పిల్లలతో సాన్నిహిత్యం లోపించడం వల్ల అనేక దుష్పరిణామాలకు దారితీస్తోందని అన్నారు. యువతి యువకులు సన్మార్గంలో పయనించేందుకు పేరెంట్స్ తో పాటు సామాజిక బాధ్యత కూడా అందరిపైనా ఉందన్నారు.ఇటీవల కాలంలో ఆత్మ హత్యల సంఘటనలు పెరగటం ఆందోళన కలిగించే విషయమని అన్నారు ప్రతిరోజు పేరెంట్స్ పుస్తక పఠన కోసం కొంత సమయాన్ని వెచ్చిస్తే పిల్లల్లోనూ మార్పు వచ్చే అవకాశం ఉంటుందని తద్వారా వారితో సత్సంబంధాలు కొనసాగడానికి వీలుంటుంది అన్నారు. మారుతున్న కాలానుగుణంగా అనేక మార్పులు జీవన విధానంలో చోటుచేసుకుంటున్నప్ టికీ వాటి ప్రభావం నేటి యువతపై ప్రతిబింబించడం వల్ల ఊహించని పరిణామాలు చేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.విలువలతో కూడిన అధ్యయనం మరియు బోధన చిన్నతనం నుండే నేర్పించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. వైద్యులుగా ఈ విషయాన్ని అనేక సందర్భాలలో రోగుల పరీక్ష సమయంలోను గుర్తించడం జరుగుతుందని అయితే వాటిని నివారించేందుకు పేరెంట్స్ సహకారం కూడా ఎంతో అవసరం ఉందన్నారు. మారుతున్న కాలంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు యువత అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ వాటిలో మానవ విలువలు ఉన్న యెడల సత్ఫలితాలకు దారితీస్తుందన్నారు. క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ హాస్పిటల్ అనంతరం ప్రతిరోజు సుమారు గంటపాటు పుస్తక పఠనం అలవాటుగా చేసుకోవడం జరిగిందని దానిని చూసిన తన కుమారుడు కూడా పుస్తక పఠనం వైపు దృష్టి మరోచడం జరిగిందన్నారు.ఇటీవల హైదరాబాదులో జరిగిన బుక్ ఫెస్టివల్ లో నాలుగు పుస్తకాలు కొనుగోలు చేసి తన కుమారుడు తీసుకురావడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. పుస్తక పఠనం వల్ల సెల్ వినియోగం కొంతమేర తగ్గే అవకాశం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సానా కోశాధికారి ఉదయ్ చక్రవర్తి ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ రామకృష్ణ,జోగా చంద్రరావు,బదిరెడ్డి వెంకన్న,మాచారెడ్డి రెడ్డి,సత్తి రవి రెడ్డి, తాళ్లూరు శ్రీనివాసరాజు, లంక సాయిబాబు ,చోడిశెట్టి పద్దరాజు,జీకే శ్రీనివాస్ డా.పరశురామ్,ఉమా మహేశ్వరరావు ,నరహరిశెట్టి రవికృష్ణ, పలువురు పాల్గొన్నారు.

# కోజెంట్ ఈ-సర్వీసెస్ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఉద్యోగాలు సాధించిన ఆదిత్య డిగ్రీ కళాశాలల విద్యార్థులు



**కాకినాడ,జనవరి 3 (వార్తాప్రభ) :** స్థానిక ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలల విద్యార్థులు ప్రముఖ కోజెంట్ ఈ-సర్వీసెస్ సంస్థ చే నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో చక్కని ప్రతిభ కనబరచి ఉద్యోగాలు సాధించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్.నాయుడు తెలియ జేశారు. విద్య, క్రమశిక్షణ, నాణ్యమైన శిక్షణకు చిరునామాగా నిలుస్తున్న ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నాయి. ప్రముఖ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,కన్సల్టింగ్ సంస్థ కోజెంట్ ఈ-సర్వీసెస్ నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఆదిత్య విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి ఉద్యోగాలు సాధించారని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు వెల్లడించారు.ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో బి.ఎస్.సి,బి.కామ్ చదువుచున్న 132 మంది విద్యార్థులు ఎంపిక కావడం సంస్థ అకడమిక్ ప్రమాణాలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల్లో టెక్నికల్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించే విధంగా ఆదిత్య కళాశాలలు అందిస్తున్న శిక్షణే ఈ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. డిగ్రీ సిలబస్‌తో పాటు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్, కంపెనీ బేస్డ్ ట్రైనింగ్, రెగ్యులర్ మాక్ ఇంటర్వ్యూలు,సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ అందించడం వల్ల పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉద్యోగాలు సాధించగలుగుతున్నారని డాక్టర్ నాయుడు అన్నారు.విద్యార్థులను ఉద్యోగావకాశాలకు సిద్ధం చేయడమే లక్ష్యంగా కళాశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కోజెంట్ ఈ-సర్వీసెస్ సంస్థ హెచ్.ఆర్. ప్రతినిధి తిరుమురగన్ మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులకు ఆకర్షణీయమైన వేతనం ప్యాకేజీతో పాటు సంస్థలో వేగంగా ఎదగడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి,సెక్రటరీ డాక్టర్ ఎన్.సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు,వైస్ ప్రిన్సిపాల్ సి. సత్యనారాయణ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వి.ఎస్.ఎన్.కుమార్, ప్లేస్‌మెంట్ కో-ఆర్డినేటర్లు ఎల్.దివాకర రావు, కిషోర్ కుమార్, కళాశాలల ప్రిన్సిపాల్స్ ఎంపికైన విద్యార్థులను అభినందించి,వారి భవిష్యత్ కెరీర్ విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు.

# జాతీయ సేవా పథకం ఉత్తమ వాలెంటర్స్ గా టి జె పి ఎస్ కళాశాల విద్యార్థులు




**గుంటూరు,జనవరి 3 (వార్తాప్రభ) :** స్థానిక టి జె పి ఎస్ కళాశాల లో బి బి ఏ, మరియు బి సి ఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సి హెచ్ ఐశ్వర్య, షేక్ షారిన్ లకు 2024-2025 సంవత్సరానికి ఉత్తమ జాతీయ సేవా పథకం వాలెంటీర్స్ పురస్కారాలు వచ్చాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్ర పేర్కొన్నారు. వీరు మాట్లాడుతూ ఒక వైపు చదువుతో పాటు ఎన్ ఎస్ ఎస్ విభాగంలోప్రవేశించి మొక్కలు నాటడం,ప్లాస్టిక్ గురించి సమాజానికి అవగాహన కలిగించడం, దత్తత గ్రామాలలో ప్రత్యేక శిబిరాల ద్వారా సామాజిక పరమైన సేవలు చేయడం వంటి కార్యక్రమాలకు గుర్తించి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ సెల్ వారు వి సి ప్రొఫెసర్ టి గంగాధర్ గారి చేతులమీదుగా పురస్కారం అందించినట్లు చెప్పారు.అదే విదంగా గత నెల డిసెంబర్ లో టి జె పి ఎస్ కళాశాల నుండి జాతీయ సేవా పథకం విభాగం ద్వారా నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ ( హిమాచల్ ప్రదేశ్ )కి వెళ్లి వచ్చిన నల్లగొండ నరేష్ ద్వితీయ (బి ఎస్ సి) ని, ఉత్తమ పురస్కారాలు పొందిన వాలెంటీర్స్ ని కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ శ్రీ కె వి బ్రహ్మం,పి జి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ అనితా దేవి, గుంటూరు జాతీయ సేవా పథకం కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్ అభినందనలు తెలియచేశారు.

# చింతమనేని ప్రభాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాపా




**నూజివీడు,జనవరి 3 (వార్తాప్రభ) :** దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు నూజివీడు ఏఎంసీ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చింతమనేని ప్రభాకర్ ను కలిసిన టీడీపీ నేతలు పుష్పగుచ్ఛాలు అందించి పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాపా శ్రీనివాసరావు మాట్లాడు తూ పదవులు ఉన్నా, లేకపోయినా చింతమనేని ప్రభాకర్ లాంటి వాళ్ళు పార్టీ కోసం, కార్యకర్తల రక్షణ కోసం పనిచేశారన్నారు. వైసీపీ ప్రభు త్వం అనేక కేసులు పెట్టి ఎన్నో విధాలుగా బెదిరింపులకు పాల్పడిన ప్పటికీ, టీడీపీ నేతగా చింతమనేని ప్రభాకర్ కార్యకర్తలకు అండగా నిలిచారని కొనియాడారు. ప్రజలకు సేవ చేయడానికి పదవులు అక్కర లేదని చింతమనేని ప్రభాకర్ రుజువు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అక్కినేని చందు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు గుర్తింపు



**తిరువూరు,జనవరి 3 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ విస్సన్న పేట మండలం రామానగరం వాస్తవ్యులు మొండితోక పరమానందం సుశీలమ్మ దంపతులు స్కూల్ హెడ్మాస్టర్ గా పనిచేసిన వారి కుమారు డుమేజర్ మొండితోక సుప్రీమకర్ దేశ సేవ చేయాలని సంకల్పంతో దేశ రక్షణలో తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఎన్సిసిలో చేరి సేవలందించారు సమాజ సేవలో కూడా ముందుండి నడిచారు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ మల్కాజ్గిరి గవర్నమెంట్ కాలేజీలో ఇంగ్లీష్ ప్రొఫెసర్ గా పనిచేసి పదవి విరమణ చేశారు ఆయన చేసిన సేవలకు దుబాయ్ ఇండోనేషియా దేశాలు ఆయన ప్రతిభనుగుర్తించి ఆయా దేశాలు ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్లో అవార్డులు అందించారు ఈసందర్భంగా ఆయనకు సూర్యాపేట ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు ఆయనను ఘనంగా సత్కరించారు జనవరి 2026 30వ తారీఖున వివిధ దేశాల పిలుపునందుకుని ఆదేశాలు వెళ్లి ఆయన చేసిన సేవలు పురస్కారాలు అందుకోబోతున్నారు మేజర్ తెలియజేశారు

# కెమిస్ట్రీ గ్రాడ్యుయేట్ల కోసం పరిశ్రమ దృక్పథం.. కెరీర్లు, నైపుణ్యాలు మరియు అంచనాలు



**గుడివాడ,జనవరి 3 (వార్తాప్రభ) :** వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫార్మాస్యూటికల్ పరిశ్రమలలో రసాయన శాస్త్ర గ్రాడ్యుయేట్లకు ఉన్న విస్తృత అవకాశాలను వివరిస్తూ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, క్వాలిటీకంట్రోల్, రెగ్యులేటరీ అఫైర్స్ వంటి విభాగాలలో నైపుణ్యం కలిగిన కెమిస్టులకు ఎప్పటికప్పుడు భారి డిమాండ్ ఉందని ముఖ్య అతిథిగా విచ్చేసిన జి.ఎం.కె.రీసెర్చ్ లాబ్స్, హైదరాబాద్ ఫౌండర్ అండ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ నరేందర్ మోహల్ తెలిపారు. స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కాలేజీ లో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కెమిస్ట్రీ గ్రాడ్యుయేట్ల కోసం పరిశ్రమ దృక్పథం.. కెరీర్లు, నైపుణ్యాలు మరియు అంచనాలు అనే అంశం పై అవగాహన సదస్సు జరిగింది. మేనేజింగ్ డైరెక్టర్ పార్వతి ఇంకొల్లు మాట్లాడుతూ పరిశ్రమలో విజయవంతమైన కెరీర్ కోసం కేవలం డిగ్రీ సరిపోదని ప్రాక్టికల్ స్కిల్స్, టీం వర్క్, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం మరి యు నిరంతరం అభ్యాస దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచిం చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ మాట్లాడుతూ రసాయన శాస్త్ర విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తమ విద్యా నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్.అప్పారావు మాట్లాడుతూ పరిశ్రమ -విద్య అనుసందానం ద్వార విద్యార్థులకు స్పష్టమైన కెరీర్ దిశ లభిస్తుందని పేర్కొన్నారు.

# మంచి ఆలోచనలతో మహా ప్రయాణం. దేశాభివృద్ధికి మార్గం




మంచి ఆలోచనలతో మొదలైన మహా ప్రయాణం జీవితంలో మొదటి మెట్టు. మన ఆలోచనలు మంచి ఆలోచనలు ఉంటే, మనం చేసే ప్రతి పని సానుకూలంగా, అందరికీ నచ్చే, మెచ్చే విధంగా ఉంటుంది. ఈ ఆలోచనలు మనల్ని మంచి మార్గంలో నడిపిస్తాయనటంలో సందేహం లేదు. నడిచే క్రమంలో తప్పులని సరి చేసుకుంటూ నడవాలి కదా.! నా తప్పులను ఉన్నాయి, సరి చేసుకుంటూ..పోతున్నా....!!

**నాకు స్ఫూర్తి నాన్న..**మా నాన్న ఎస్ వి చెప్పిన మాటలు గుర్తుకొస్తున్నాయి, మన మనసు శు ద్ధంగా, సానుకూలంగా ఉంటే, అది మన కుటుంబానికి, సమాజానికి కూడా వ్యాపిస్తుందన్నారు. ఈ మాట ఎందుకు చెప్పాల్సి వచ్చింది చిన్న ఘటనను మీకు వివరిస్తాను. ఇంటి స్థలములో మాకు పెద్ద వేప చెట్టు ఉంది. అమ్మ తెల్లవారుజామునే ఇళ్ళు, వాకిలి, అంతా ఊడ్చేది. శీతాకాలంలో సాయంత్రానికి వేప చెట్టు ఆకులు విపరీతంగా రాలిపోయేవి. నాన్న ఆదివారం సాయంత్రం పూట ఖాళీ ఉంటేనే, ఆ సమయంలో ఊడ్చేవారు. మీరెందుకులే వద్దని అమ్మ చెప్పినా పర్వాలేదనేవారు.

**కుటుంబ వ్యవస్థ..** మంచి కుటుంబం ఉంటే మన కుటుంబానికి, మన ప్రాంతానికి బలమైన పునాది. తల్లిదండ్రులు, సోదరులు, భార్యాభర్తలు సఖ్యత ఉండాలి. జీవితంలో ఎలాంటి కష్టాలు వచ్చినా ఎదుర్కొనే ధైర్యం ఉంటుంది. ఆ కుటుంబంలో ప్రేమ, సాంప్రదాయాలు పట్ల గౌరవం ఉంటుంది. ప్రతి కుటుంబ సభ్యుడూ మంచి పౌరుడిగా మారతాడు. ఇది మనల్ని, మన సాంప్రదాయాలను గౌరవించేలా చేస్తుంది.

**సాంప్రదాయాలను గౌరవిద్దాం..** భారతదేశం విభిన్న మతాల సమ్మేళనం. అన్ని మతాలను గౌరవించాలి. హిందువులంగా మన సాంప్రదాయాలు మన సంస్కృతి యొక్క మూలాలు. దీపావళి, దసరా, సంక్రాంతి, రంజాన్, క్రిస్టమస్ వంటి పండుగలు మనల్ని ఏకం చేస్తాయి. ఈ సాంప్రదాయాలను గౌరవిస్తూ, మనం జీవిస్తుంటే మన నివాస ప్రాంతాలు బాగుంటాయి. గ్రామాలు, పట్టణాలు క్లీన్‌గా, శాంతియుతంగా మారతాయి.

**ఐక్యతతో దేశప్రగతి..** మన కుటుంబ సభ్యులతో, సన్నిహితులతో, మన నివాస ప్రాంతాలవారితో, సన్నిహితంగా ఉండాలి. పరస్పర సహకారం ఉంటుంది. మన నివాస ప్రాంతాల పరిశుభ్రత పట్ల శ్రద్ధలు పెరుగుతాయి కదా.

**సేవా, సహకారం..** మన నివాస ప్రాంతాల సమస్యలపై కృషితో మెరుగుపడుతుంది. మంచి ప్రభుత్వానికి మన సహకారమవసరం. మొత్తం సమాజం బాగుంటుంది. సమాజంలో ఐక్యత, న్యాయం, సేవా భావన పెరుగుతాయి. ఒకరి దోషం మరొకరు సరిచేసుకుంటూ, అందరూ ముందుకు సాగితే, అది మన రాష్ట్రానికి దోహదపడుతుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలా, మన తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి సాధిస్తాయి. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం, పట్టణాలలో పరిశ్రమలు, విద్యలో పురోగతి వస్తుంది. చివరగా మనందరం చేసిన ప్రయత్నాలతో మన దేశాభివృద్ధికి మార్గం సుగమ ప్రయాణం ఏర్పడుతుంది.

మంచి ఆలోచనలతో మొదలైన ఈ ప్రయాణం, భారతదేశాన్ని విశ్వగురువుగా మార్చగలదు.

మనమంతా కలిసి ఈ మార్గంలో నడిచేందుకు సన్నద్ధమౌదామా....!

**-సువర్ణగంటి రాఘవరావు, జర్నలిస్టు 9490883004**

# స్త్రీ విద్యకు పునాది వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే : బి.సి. నేత పి.ఎల్.పి.



**మార్కాపురం,జనవరి 3 (వార్తాప్రభ) :** మార్కాపురం బీసీ భవన్ కమిటీ వారి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించినట్టు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ తెలియజేశారు. ఆ మహనీయురాలు సేవలను గుర్తిస్తూ నేడు స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఇంగ్లీషు ఉపాధ్యాయురాలు రమాదేవి, మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయు రాలు రేణుక ,సోషల్ ఉపాధ్యాయురాలు శైలజాంబ ,ఫిజిక్స్ ఉపాధ్యాయురాలు విజయభారతి ,బయాలజీ ఉపాధ్యాయురాలు మహాలక్ష్మి ,ఉర్దూ ఉపాధ్యాయురాలు నుస్రత్ బేగం కు మార్కాపురం బీసీ భవన్ కమిటీ సభ్యులచే ఘనంగా సన్మానించడం జరిగింది. భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా గుర్తించబడినటువంటి శ్రీమతి సావిత్రిబాయి పూలే సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబా పూలే గారి సతీమణి. సావిత్రిబాయి పూలే 1831 వ సంవత్సరం జనవరి మూడో తేదీన మహారాష్ట్రలోని నయగావ్ గ్రామంలో జన్మించారు .సావిత్రిబాయి క్ష్మ విద్యకు పునాది వేసినటువంటి మహానుభావురాలు మరియు కులవ్యవస్థ, లింగ వ్యవస్థలపై ధైర్యంగా పోరాడినటువంటి సామాజిక విప్లవకారిని. 1848వ సంవత్సరంలో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించిన ఆమె ఆడవాళ్లు చదవకూడదు, శూద్రులు చదవకూడదు అనే నమ్మకాలతో నిండిపోయినటువంటి రోజుల్లో మహిళలకు విద్యాభ్యాసాన్ని ప్రారంభించి అనేక మైనటువంటి అవమానాలు ,రాళ్ల దాడులతో పాటు మలాన్ని ఆమె పైన విసిరి కొట్టినటువంటి దుర్భరమైనటువంటి సంఘటనలను ఎదుర్కొంటూ పేద బడుగు బలహీన వర్గాల వారే కాక అన్ని వర్గాల మహిళలకు సమాన హక్కులున్నాయంటూ నిరూపిస్తూ అందరికీ విద్యాభ్యాశీస అందించినటువంటి గొప్ప మనిషి సావిత్రిబాయి పూలే. మహిళల హక్కుల కోసం వారు చేసినటువంటి పోరాటాలు, అదేవిధంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా చేసినటువంటి ఆందోళన కార్యక్రమాలు, మరియు వితంతు మహిళల యొక్క పునర్వివాహానికి అండగా నిలిచినటువంటి చరిత్ర సావిత్రిబాయి పూలే గారికి ఉందని ఈ సందర్భంగా బీసీ భవన్ సభ్యులు గుర్తు చేసుకున్నారు .గర్భవతులైనటువంటి వితంతువుల కోసం ఆమె ఆధ్వర్యంలో ఆశ్రయ గృహాన్ని కూడా ఏర్పాటు చేసినటువంటి గొప్ప మనిషి.కుల వివక్షకు వ్యతిరేకంగా దళితులు, శూద్రులు ,అణగారిన వర్గాల కోసం విద్యను అందుబాటులోకి తెచ్చి వారితో పాటు అనేక ఇతర మహిళలను కూడా విద్యావంతులను చేసినటువంటి చరిత్ర సావిత్రిబాయి పూలేకు ఉందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ కొనియాడారు. 1897 లో ప్లేగు వ్యాధి వ్యాప్తి సమయంలో రోగులను కాపాడుతూ సేవ చేస్తూ తానే ప్లేగు తో మరణించినటువంటి బాధాకరమైన సంఘటనను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు .తన చివరి శ్వాస వరకు కూడా తన భర్త జ్యోతిబాపూలే అడుగుజాడల్లో మహిళా వికాసానికి పాటుపడినటువంటి గొప్ప మహా మనిషి సావిత్రిబాయి పూలే అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు ఇల్లూరి రంగస్వామి గౌడ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పిన్నిక జాహ్నవి ప్రియ, బీసీ భవన్ కమిటీ సభ్యులు అబ్రహం రాజ్ కుమార్ ,మెట్ల చెంచయ్య యాదవ్ ,న్యాయవాది పిన్నిక నాగార్జున యాదవ్, తాళ్ల అల్లూరి కుమార్ యాదవ్, రాంబాబు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులలో భద్రత చర్యలు చేపట్టాలి!!

- సరిపడా సీసీ కెమెరాలు ఉండాలి
- అనుమానాస్పదంగా కనిపిస్తే డయల్ 100 చేయాలి
- గోదావరిఖని 1వ పట్టణ ఎస్.హెచ్.ఓ. ఇంద్రసేనారెడ్డి





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 3 (వార్తాప్రభ ప్రతినిధి)** బ్యాంకులలో భద్రత చర్యలు చేపట్టాలి అని గోదావరిఖని 1వ పట్టణ ఎస్.హెచ్.ఓ. ఇంద్రసేనారెడ్డి సూచించారు. ఈ మేరకు శనివారం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని యూనియన్ బ్యాంక్, ఎస్బిఐ, ఇండియన్ బ్యాంక్, అలహాబాద్ బ్యాంక్, కెనరా బ్యాంక్ తదితర బ్యాంకులలో తనిఖీ నిర్వహించారు సిఐ. సీసీ టీవీ కెమెరాలు అన్ని బ్యాంకులు భద్రత ప్రయోజనాల కోసం కలిగి ఉండాలని సూచించారు. జాతీయ, ప్రైవేట్ బ్యాంకు శాఖలలో భద్రతా అంశాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. తదనుగుణంగా బ్యాంకు భద్రతాంశాలపై తీసుకోవాల్సిన అంశాలపై నిర్దిష్టమైన సూచనలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. బ్యాంకు ఆవరణ అంతా కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, (స్ట్రాంగ్ రూమ్, సెక్యూరిటీ గార్డ్, సీసీ కెమెరాలు, లైటింగ్, బ్యాంకుల్లో భద్రతా లోపాలు ఉండకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఐ సూచించారు. అనుమానాస్పదంగా కనిపిస్తే డయల్ 100 చేయాలి అని తెలిపారు.

## విద్యార్థికి విలువైన పాఠ్య గ్రంథం ఉపాధ్యాయుడు!!

***విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దే మొదటి పాత్రధారుడు***

***విద్య, సామాజిక సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే***

***గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా***





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 3 (వార్తాప్రభ ప్రతినిధి)**విద్యార్థికి విలువైన పాఠ్య గ్రంథం ఉపాధ్యాయుడు (లెక్చరర్) అని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా అన్నారు. ఈ మేరకు శనివారం కళాశాలలో తెలంగాణ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ...... విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దే మొదటి పాత్రధారుడు లెక్చరర్ అని గుర్తు చేశారు. విద్య, సామాజిక సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఈ సందర్భంగా మహిళా లెక్చరర్లను ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సాంబశివరావు, లెక్చరర్లు సుబ్బారావు, కిరణ్మయి, నరేష్, శ్రీలత ఉషారాణి, జలజ, సతీష్, అరవింద, రామకృష్ణ, శ్రీదేవి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

### సాయి ఎక్సలెంట్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు క్రమశిక్షణ నిజాయితీ అంశాలపై అవగాహన సదస్సు.



**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జూలూరు పాడు,మండల కేంద్రం లోని శ్రీ సాయి ఎక్సెంట్ పబ్లిక్ స్కూల్లో సిక్స్ నుంచి నైన్త్ క్లాస్ విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ నిపుణులు వై సురేంద్ర పాల్గొని విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు విద్యతోపాటు విలువలు కూడా ప్రతి విద్యార్థికి అవసరమని ఎంత గొప్ప స్థాయిలో ఉన్న వ్యక్తిగత క్రమశిక్షణ అనేది విద్యార్థి జీవితాన్ని మారుస్తుంది అని పిల్లలకి జీవిత లక్ష్యము కమ్యూనికేషన్స్ స్కిల్ వంటి విషయాల పైన అవగాహన కల్పించారు అనంతరం ఈ కార్యక్రమంలో సాయి ఎక్సెంట్ స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యతో కూడిన విలువలను అందించడంలో శ్రీ సాయి ఎక్సెంట్ స్కూల్ ఎప్పుడు ముందుంటుంది అని అన్నారు, పాఠశాల ప్రిన్సిపాల్ శివకుమారి,ఉపాధ్యాయులు అశోక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

- ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు
- జెబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశ తొలిమహిళా ఉపాధ్యాయురాలు,సంఘ సంస్కర్త మాతా సావిత్రిబాయి పూలే అని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని జిల్లా పార్టీ కార్యాలయం ఎదుట ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ కుల,మత భేదాలకు అతీతంగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన సావిత్రిబాయి పూలే భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు.కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పీడిత ప్రజలు ముఖ్యంగా మహిళల విద్యాభివ ృద్ధికి క ృషి చేసిన తొలితరం ఉద్యమకారిణి అని కొనియాడారు.సావిత్రిబాయి పూలే లక్ష్యలు,ఆశయాల్ని అచరించాలనుకునే ప్రతీ ఒక్కరూ ఆమె జీవితాన్ని అధ్యయనం చేయాలని,దేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలేనని చాటి చెప్పాలన్నారు.నేటి యువతి, యువకులు ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,వినయ్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,భూక్యా కవిత,నీలా,ఇస్లావత్ భారతి తదితరులు పాల్గొన్నారు.

## దేవగుడి మూవీ టీమ్ అకిట్స్ లో సందడి





**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుజాతనగర్, కార్పొరేషన్ పరిధి వేపలగడ్డ గ్రామంలోని అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాల నందు శనివారం నాడు దేవగుడి మూవీ టీం సందడి చేశారు. సినిమా ప్రమోషన్స్ లో భాగంగా హీరో హీరోయిన్లు విద్యార్థిని, విద్యార్థులతో కలిసి నృత్యం చేస్తూ వారిని అలరించారు ఈ సందర్భంగా సినిమా నిర్మాత,దర్శకులు బెల్లం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ సినిమాను దేవగుడి గ్రామంలో జరిగిన ఒక యదార్థ సంఘటన ఆధారంగా నిర్మించామని అన్నారు. షూటింగ్ మొత్తం దేవగుడి గ్రామంలోని తీశామన్నారు .హీరో హీరోయిన్లు ఇద్దరు నూతనంగా పరిచయం అవుతున్నారని తెలిపారు. హీరో అభినవ్ శౌర్య, హీరోయిన్ అనుశ్రీ మాట్లాడుతూ ఇష్టమైన సినిమా రంగంలో రాణించేందుకు మొదటి అవకాశం కోసం ఎంతగానో ప్రయత్నించామని మేము పడ్డ కష్టానికిఈ సినిమా ద్వారా తమకు మంచి అవకాశం లభించిందని తెలిపారు. సినిమా మీరు ఊహించిన దాని కంటే చాలా అద్భుతంగా ఉంటుందని గత పది సంవత్సరాలు ఇటువంటి సినిమా చూసి ఉండరని మీ కళాశాల విద్యార్థులు మాకు కొత్త ఉత్సాహాన్ని అందించారన్నారు. ప్రతి ఒక్కరు ఈ సినిమాని వీక్షించి జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మూవీ ట్రైలర్, ఒక పాటను రిలీజ్ చేశారు. మూవీ టీంని కాలేజీ యాజమాన్యం వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరావు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ దయాకర్, రమేష్, శ్రీకాంత్, సైదయ్య,బాబురావు, లక్పతి, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ ,హెచ్ ఓ డి లు రవి కిరణ్ ,కృష్ణమోహన్, కృష్ణ, వెంకటేశ్వరరావు ,వినోద్, సుజాత తదితరులు పాల్గొన్నారు

## పెరిక సంఘం ఏర్పాటు!!

- ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం పాటుపడదాం
- ఐక్యత, సహకారం పెంపొందించుదాంకుల చరిత్ర, సాంప్రదాయాలను కాపాడుకుందాం
- పెరిక సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు కందుల సంధ్యారాణి





**పెద్దపల్లి/ పాలకుర్తి: జనవరి 3 (వార్తాప్రభ ప్రతినిధి)** పెరిక కులస్తుల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం పాటుపడదాం అని పెరిక సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు కందుల సంధ్యారాణి అన్నారు. ఈ మేరకు శనివారం కుక్కల గూడూరు గ్రామంలో పాలకుర్తి మండలంలో ఏర్పాటు అయిన పెరిక సంఘం సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెరిక సంఘం 2026 క్యాలెండర్ ఆవిష్కరించి సంధ్యారాణి మీడియాతో మాట్లాడారు. ఐక్యత, సహకారం పెంపొందించుదాం అని కుల చరిత్ర, సాంప్రదాయాలను కాపాడుకుందాం అని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కుక్కల గూడూర్ సర్పంచ్ దేవమ్మ బాపన్న, రామన్న, తిరుపతి, సాగర్, శీను, సత్తయ్య, విఠల్, శంకరయ్య, సుధాకర్, బాపు, సతీష్, శంకరయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేఫ్టీ ఫస్ట్..... రూల్స్ మస్ట్...!!

- హెల్మెట్ పెట్టు ప్రమాదానికి చెక్ పెట్టురోడ్డు భద్రత నిబంధనలు తప్పక పాటించాలి
- మైనారిటీకి తీరకుండా వాహనాలు నడపవద్దు
- రామగుండం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ సాగర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 3 (వార్తాప్రభ ప్రతినిధి)**సేఫ్టీ ఫస్ట్..... రూల్స్ మస్ట్... అని రామగుండం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ సాగర్ విద్యార్థిని విద్యార్థులకు సూచనలు చేశారు. ఈ మేరకు శనివారం సప్తగిరి కాలనీ శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎంవీఐ మాట్లాడుతూ...... టూ వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ పెట్టు ప్రమాదానికి చెక్ పెట్టు అని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్టు ధరించాలన్నారు. ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని ఈ విషయాలను తల్లిదండ్రులకు సూచించాలని విద్యార్థులకు తెలిపారు. మైనారిటీ తీరకుండా వాహనాలు నడపమని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, టీచర్లు, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళామణులు



**శేరిలింగంపల్లి,జనవరి 03 (వార్తాప్రభ):**సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది.ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు.దీనిలో భాగంగా శనివారం రాజీవ్ స్వగృహ,హుడా కాలనీ, సురక్ష ఎన్లేవ్ లలో మహళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం,అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు.ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుందన్నారు.ఈ పోటీలలో 75 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు విజయలక్ష్మి, సుశీల ,నాగలక్ష్మి,సత్యవాణి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రవి,విజయేందర్ రెడ్డి, బాలరాజు,వెంకటేశ్వర్లు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు అమ్మయ్య చౌదరి,శివరామకృష్ణ, శివమామరెడ్డి,పాలం శ్రీను,ఎం.ఎస్.రావు తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## దైవభక్తిని చాటుకున్న రేండ్ల!!

***టీటీడీకి రూ23లక్షల విరాళం అందజేసమాజ సేవతో పాటు దైవ సేవలో రేండ్లకు సాటిలేరు***

***8వ కాలనీ బిజెపి నాయకులు పున్నం శశి కుమార్***



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 3 (వార్తాప్రభ ప్రతినిధి)**సమాజ సేవతో పాటు దైవ సేవలో రేండ్లకు సాటిలేరు అని 8వ కాలనీ బిజెపి నాయకులు పున్నం శశి కుమార్ కొనియాడారు. ఈ మేరకు శనివారం తిరుమల తిరుపతి దేవస్థానానికి బిజెపి నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త అయిన రేండ్ల సనత్ కుమార్ 23 లక్షల విరాళాన్ని చెక్ రూపంలో అందజేశారు. టీటీడీ చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో చెక్ అందజేసినట్లు వివరాలు తెలిపారు శశి కుమార్. దైవభక్తిని చాటుకున్న రేండ్ల సనత్ కుమార్ రాబోవు రోజుల్లో వ్యాపారం విస్తరించి మరింత వృద్ధిలోకి రావాలి అని, సమాజ సేవతో పాటు దైవ సేవలో తరించాలని ఆకాంక్షించారు.

## డయాలసిస్ బాధితుడికి ఆర్థిక సాయం!!

***పదివేల రూపాయలు అందజేసిన విహెచ్ఆర్***



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 3 (వార్తాప్రభ ప్రతినిధి)**డయాలసిస్ బాధితుడికి ఆర్థిక సాయం అందించారు వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వాళ్ళ హరీష్ రెడ్డి. రామగుండం నగరపాలక సంస్థ 32వ డివిజన్ పరిధిలోని ఎల్బీనగర్ లో నివాసం ఉండే చంద్రగిరి శశి ప్రసాద్ అనే కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి రూ10,000 ఆర్థిక సహాయం నేరుగా అందజేశారు వీహెచ్ఆర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....కాలుష్యంతో కొట్టుమిట్టాడుతున్న రామగుండం ప్రాంతంలో రోజు రోజుకు వ్యాధుల బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కాలుష్య రహిత పరిశ్రమల ఏర్పాటు కోసం కృషి చేస్తానని తెలిపారు. విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా నిరుపేద వ్యాధి గ్రస్తులకు ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.

## జగద్గిరిగుట్టలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

***గాంధీ ఆసుపత్రికి మృతదేహం తరలింపు***



**కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట, జనవరి 3, (వార్తాప్రభ) :** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగమ్మ టల్ సమీపంలో ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం, శు క్రవారం ఉదయం పెట్రోలింగ్ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ జి. పాండయ్యకు మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో 100 నుండి ఒక ఫోన్ కాల్ వచ్చింది. జగద్గిరిగుట్ట ఎక్స్ రోడ్ సమీపంలోని కామాక్షి వైన్స్ ఎదురుగా ఒక వ్యక్తి స్పృహలేకుండా పడి ఉన్నాడని సమాచారం అందడంతో పోలీసులు తక్షణమే అక్కడికి చేరుకున్నారు. అప్పటికే అంబులెన్స్ సిబ్బంది సదరు వ్యక్తిని పరీక్షించి, అతను మరణించినట్లు ధృవీకరించారు. మృతుడి వయసు సుమారు 70 సంవత్సరాలు ఉండవచ్చు జుట్టు తెలుపు రంగులో ఉంది. యాష్ కలర్ షర్ట్ మరియు బ్రౌన్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతుడు గత కొంతకాలంగా అదే ప్రాంతంలో భిటన చేస్తూ రోడ్ల పక్కనే పడుకుంటూ ఉండేవాడని స్థానికులు తెలిపారు. శరీరంపై ఎటువంటి గాయాలు లేవు

## ఎర్రవెల్లి భూ నిర్వాసితుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి వినతి.



**ఎల్బీనగర్ / వార్తప్రభ( జనవరి3)** :శనివారం హైదరాబాదులో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డిని వారి నివాసంలో ఎర్రవెల్లి భూ నిర్వాసితులు కలిసి తమ సమస్యలను వివరించారు. అనంతరం ఎర్రవెల్లి గ్రామం ముంపునకు గురికాకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవితో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. భూ నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేయగా, సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# ఎడిటోరియల్

## పావు శతాబ్దంలో పదునెక్కిన తెలుగు రాజకీయం

సహస్రాబ్ది అంటూ 2000లో ఎంట్రీ ఇచ్చినపుడు అంతా కొత్త లోకంలోకి అడుగు పెట్టినట్లుగానే భావించారు. ఎంతో సంభ్రమాశ్చర్యాలకు గురి అయ్యారు. అయితే చూస్తూండగానే తొలి పాతికేళ్ళు గడచాయి. ప్రస్తుతం 2026 లోకి కాలం బండి వచ్చేసింది. మలి పావు శతాబ్దానికి రాత రాసే పనిలో ఉంది. మరి తొలి పావు శతాబ్దంలో తెలుగు రాజకీయాలు ఎలా ఉన్నాయి, ఏమేమి జరిగాయి అన్నది చూస్తే కనుక చాలానే విశేషాలు కనిపిస్తాయి. ఎంతో నాయకులు కొత్తగా ఆవిర్భవించారు. ఎన్నో ఉద్యమాలు జరిగాయి. ఉమ్మడి ఏపీ రెండుగా మారింది. కొత్త పార్టీలు పుట్టుకుని వచ్చాయి. నవతరం రాజకీయం చేయడం స్టార్ట్ అయింది. ఇవనీ గడచిన కాలంలో అంతా చూసిన విషయాలే. 2000 లోకి అడుగు పెట్టే వేళ ఉమ్మడి ఏపీకి తిరుగులేని యువ సీఎంగా చంద్రబాబు ఉన్నారు. ఆయన 1999 నవంబర్ లో జరిగిన ఎన్నికల్లో మంచి మెజారిటీతో గెలిచి రెండోసారి సీఎం అయ్యారు. ఆయన మంత్రివర్గంలో తనకు చోటు దక్కలేదని భావించిన కే చంద్రశేఖరరావు టీడీపీ నుంచి వేరుపడి 2021 ఏప్రిల్ 27న తెలంగాణా రాష్ట్ర సమితి అనే ప్రాంతీయ పార్టీని ప్రారంభించారు. కేసీఆర్ గా ఆయన ప్రాచుర్యంలోకి వచ్చారు. ఆ తరువాత తెలుగు రాజకీయం మేలి మలుపు తిరిగింది. 2004 నాటికి కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని కేసీఆర్ కేంద్ర మంత్రి అయ్యారు. అలా రాష్ట్ర మంత్రి ఆశించిన కేసీఆర్ కేంద్ర మంత్రి కావడం ఒక చరిత్ర అయితే ఉప ఎన్నికలు తెస్తూ బలం పెంచుకుంటూ 2009లో టీడీపీతో పొత్తు పెట్టుకుని పరిమితమైన సీట్లకే టీఆర్ఎస్ తగ్గాల్సి వచ్చింది: ఇక ఇదే కాలంలో 2004లో ఉమ్మడి ఏపీకి సీఎం అయిన వైఎస్సార్ అయిదుంపావు ఏళ్ళ పాటు పాలించారు. రెండు సార్లు సీఎం అయ్యారు. ఆయన హయాంలో సంక్షేమానికి పెద్ద పీట వేశారు. అంతకు ముంచు పీసీసీ చీఫ్ గా వైఎస్సార్ ఉమ్మడి ఏపీలో పాదయాత్ర నిర్వహించి తెలుగు నాట దానికి సరికొత్త రాజకీయ వ్యూహంగా పరిచయం చేశారు. ఆయన మరణానంతరం రాజకీయాలు వేగంగా మారాయి. కేసీఆర్ అమరణ దీక్ష చేయడం కేంద్రం 2009 డిసెంబర్ 9న ప్రకటించడం జరిగిపోయాయి. ఆ తర్వాత 2014లో అయితే తెలంగాణా కల సాకారం అయింది కూడా. ఈ పావు శతాబ్దంలో తెలుగు నాట వచ్చిన అతి పెద్ద ప్రాంతీయ మార్పుగా దీనిని చూడాల్సి ఉంది.తెలంగాణా రాజకీయాల్లో కేసీఆర్ తనదైన శకాన్ని సృష్టి చేసుకోగలిగారు. ఆయన రాదు అనుకున్న తెలంగాణాను పంటి బిగువున పోరాడి సాధించారు. 2014, 2018లలో రెండు సార్లు తెలంగాణా సీఎం గా చేసినా 2023 ఎన్నికల్లో ఆయన ఓటమి పాలు అయ్యారు. ఇప్పటికీ తెలంగాణా రాజకీయాల్లో బీఆర్ఎస్ కీలకమైన ప్రతిపక్షంగా ఉంది అంటే కేసీఆర్ ఆ పార్టీని తీర్చిదిద్దిన విధానమే అని అంటారు. మెగాస్టార్ రాజకీయం : ఇక సినీ నటుడిగా మకుటం లేని మహరాజుగా ఉన్న మెగాస్టార్ చిరంజీవి 2008లో ప్రజారాజ్యం పార్టీని పెట్టారు. 2009లో పోటీ చేస్తే 18 సీట్లు, 70 లక్షల ఓట్లు ఆయనకు దక్కడం గొప్ప విషయంగానే ఉంది. ఆయన తిరుపతి నుంచి ఎమ్మెల్యేగా నెగ్గి అసెంబ్లీలో ప్రవేశించారు. సీఎం అవుతారనుకుంటే అంచనా తప్పింది కానీ ఆ తరువాత ఆయన రాజకీయ వ్యూహంతో ఏకంగా కేంద్ర మంత్రి అయిపోయారు. తన పార్టీని 2011లో కాంగ్రెస్ లో విలీనం చేయడం ద్వారా రాజ్యసభకు నెగ్గి కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా బాధ్యతలు నిఇక కాంగ్రెస్ ఎంపీగా తండ్రి చాటు బిడ్డగా ఉంటూ 2009లో కడప నుంచి నెగ్గిన వైఎస్ జగన్ తన తండ్రి మరణం తరువాత కాంగ్రెస్ నుంచి వేరుపడి 2011 మార్చిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించడం అదే ఏడాది జరిగిన కడప ఎంపీ ఉప ఎన్నికల్లో ఏకంగా అయిదున్నర లక్షల ఓట్ల మెజారిటీతో గెలిచి తెలుగు నాట కొత్త రాజకీయాన్ని చూపించారు. ఇక నాటి నుంచి వైసీపీ తెలుగు రాజకీయాల్లో కొత్త ప్రాంతీయ పార్టీగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. 2014లో బలమైన ప్రతిపక్షంగా అవతరించినా 2017లో పాదయాత్ర చేసి 2019లో సీఎం గా అధికారాన్ని జగన్ అందుకున్నారు. ఇక 2024లో వైసీపీ ఓటమి పాలు అయినా 40 శాతం ఓటు షేర్ తో ఏపీలో బలమైన విపక్షంగా ఉంది. రేవంత్ అనూహ్యం : 2000 తరువాత రాజకీయ అరంగేట్రం చేసిన రేవంత్ రెడ్డి మొదట జెడ్పీటీసీగా తరువాత ఎమ్మెల్సీగా 2009 నాటికి టీడీపీలో చేరి రెండు సార్లు ఎమ్మెల్యేగా ఆ మీదట కాంగ్రెస్ నుంచి ఎంపీగా ఇక 2023 తరువాత ఏకంగా తెలంగాణాకు రెండవ సీఎం గా గా కీలక స్థానాన్ని అందుకున్న వైనం మాత్రం స్ఫూర్తి దాయకం అని అంటారు. ఏ అండా లేకుండా కార్యకర్త స్థాయి నుంచి సీఎం పీఠం ద్వకా కేవలం రెండు దశాబ్దాల కాలంలో ఎదిగి వచ్చిన రేవంత్ రాజకీయ ప్రస్థానం అనూహ్యం అని చెబుతారు. ఆయన దూకుడు రాజకీయం వాగ్దాటి వ్యూహాలు అన్నీ ఈ పొజిషన్ కి తెచ్చాయని చెప్పక తప్పదు పవన్ వ్యూహంతో : అదే విధంగా చూస్తే సినీ రంగంలో ఉంటూ అన్న చిరంజీవి పెట్టిన ప్రజారాజ్యంలో యువ రాజ్యం అధినేతగా ఉన్న పవన్ కళ్యాణ్ 2014 నాటికి జనసేనను స్థాపించారు. 2019లో ఒంటరిగా పోటీ చేసి ఆరేడు శాతం ఓట్లు తెచ్చుకున్న పవన్ తన వ్యూహంతో కూటమిగా టీడీపీ బీజేపీలతో జత కట్టి 2024 ఎన్నికల్లో అధికారంలో భాగస్వామి అయ్యారు. అలా ఆయన ఉప ముఖ్యమంత్రిగా ప్రస్తుతం కీలక స్థానంలో ఉన్నారు. వారసులు ఎందరో : ఇదిలా ఉంటే ఈ పాతికేళ్ళ తెలుగు రాజకీయాల ప్రస్థానంలో వారసుల హవా కూడా బాగానే ఉంది. కేటీఆర్ కేసీఆర్ కుమారుడిగా తన సత్తా చాటుతున్నారు. అలాగే ఏపీ నుంచి చంద్రబాబు కుమారుడు లోకేష్ సైతం మంత్రిగా రాణిస్తూ కాబోయే సీఎం గా అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. జగన్ వైఎస్సార్ వారసుడిగా జనం చేత ఆమోద ముద్ర వేయించుకున్నారు. అయితే వైయస్సార్ కుమార్తె షర్మిల కేసీఆర్ కుమార్తె కవిత రాజకీయం మీద అయితే ఇంకా జనాలు ఏమీ తేల్చడం లేదు అన్నది ఉంది. రానున్న కాలంలో మరెన్ని పార్టీలు పుట్టుకుని వస్తాయో ఇంకెంతమంది నాయకులు వస్తారో రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ఏ కీలక మలుపులు ఉంటాయో వేచి చూడాల్సిందే

## సావిత్రిబాయి పూలే కు మండల బీజేపీ నివాళులు



**ఇబ్రహీంపట్నం, జనవరి 03(వార్తా ప్రభ ప్రతినిధి):** సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ను మండల బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు.మండల బీజేపీ అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి రాము సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.మహిళ విద్య ద్వారానే వారి అభ్యున్నతి సాధ్యమని చదువుకోడానికి కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మారాసు కృష్ణమోహన్, జిల్లా యువమోర్చా అధ్యక్షులు గోటిక శివకృష్ణారెడ్డి, జిల్లా యువ మోర్చా కార్యదర్శి చిట్టిబాబు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలు





**విజయవాడ పశ్చిమ జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అక్షరాలే ఆయుధంగా, సమానత్వమే లక్ష్యంగా భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె ఆశయాలను స్మరిస్తూవినయపూర్వక నివాళు లర్పించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేతివృత్తుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు.తోలేటి శ్రీకాంత్ ఆధ్వర్యంలోశనివారం భారతీయ సంఘసంస్కర్త మొదటి ఉపాధ్యాయిని రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విజయవాడలో శ్రీకాంత్ వారి కార్యాలయంలో ముందుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావు పూలే భార్యగా కులమతాలకి అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి ఆధునిక విద్య ద్వారానే శ్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి 1వ తేదీన పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలన్ని ప్రారంభించింది కుల వ్యవస్థని రూపుమాపాలని మహిళలకు సర్వహక్కులు ఉండాలని పోరాటం చేయడం ద్వారా ఆమె సామాజిక బాధ్యతగా దంపతులిద్దరూ విశ్వసించారని ఆయన అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో చారిత్రాత్మకమైన మార్పులు తీసుకుని వచ్చి విద్యార్థుల భవిష్యత్తుకు బాసట వేశారు నామినేటెడ్ పదవుల్లో 50 రిజర్వేషన్ కల్పించి మహిళల కు గుర్తింపు తీసుకువచ్చిన సందర్భం అన్నారు. ఈ సందర్భంగా సంస్కృతం తెలుగు ఉపాధ్యాయుని కె. కమల. కి, నిట్టా లక్ష్మి కామేశ్వరి కి సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మల్కాపురం కనకారావు , ఎన్టీఆర్ జిల్లా బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు ముండూరి సత్యవతి , నగర బీసీ మహిళా అధ్యక్షురాలు నెల్లూరి లక్ష్మి చైతన్య , కుసుమ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రూఅప్ చార్జీలను పూర్తిగా రద్దు చేశాం

**● గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.32,166 కోట్ల ట్రూప్అప్ చార్జీలను వసూలు చేసింది● రాష్టవ్యాప్తంగా ఏడాదికి రూ.4497 కోట్ల ట్రూఅప్ చార్జీలను ప్రభుత్వమే భరిస్తుంది ● విద్యుత్ చార్జీలను కూడా తగ్గించే ఆలోచన చేస్తున్నాం దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**అనుమసముద్రంపేట జనవరి 3 (వార్తాప్రభ)** గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ప్రజలపై భారం మోపిన విద్యుత్ ట్రూఅప్ చార్జీలను ఈ సంవత్సరం నుంచి తమ ప్రభుత్వం పూర్తిగా రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.శనివారం ఉదయం ఏఎస్ పేట మండలం హసనాపురం గ్రామంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో ప్రజలపై విద్యుత్ చార్జీలతో పాటు ట్రూఅప్‌చార్జీల భారం మోపిందన్నారు.గత ఐదేళ్లలో సుమారు 32,166 వేల కోట్లను ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజల నుంచి వసూలు చేసిందన్నారు. ఇక నుంచి ట్రూప్ చార్జీలను ప్రజల నుంచి వసూలు చేయకుండా ప్రభుత్వమే భరిస్తుందన్నారు.ఒక సంవత్సరానికి మొత్తం రూ.4497 కోట్లను ప్రభుత్వం భరిస్తూ ప్రజల నుంచి వసూలు చేయకుండా రద్దు చేస్తున్నట్లు చెప్పారు.విద్యుత్‌శాఖ తిరుపతి రీజియన్ పరిధిలో 1551.69 కోట్ల భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరిస్తుందన్నారు.ఇంత మంచి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వానికి మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే గత ప్రభుత్వం విద్యుత్‌చార్జీలను పెంచుకుంటూ పోతే తమ ప్రభుత్వం ఈ ఏడాదిలో కనీసం యూనిట్‌కు 40పైసలు తగ్గించాలనే ఆలోచన చేస్తుందన్నారు.ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను తక్కువ ధరలకు అందేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి ఆనం స్పష్టం చేశారు. పెట్టుబడుల విషయంలో దేశంలోనే అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్‌దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే పారిశ్రామిక రంగంలో



పెట్టుబడుల విషయంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచినట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.ఈ విషయం తాము ప్రకటించుకున్నది కాదనీ దేశంలోనే పేరెన్నిక గల బ్యాంక్ ఆఫ్ బరోడా తమ సర్వేలో వెల్లడిరచినట్లు చెప్పారు.తమ ప్రభుత్వ 9నెలల కాలంలోనే 25.3 శాతం పెట్టుబడుల శాతం పెరిగినట్లు ఆ నివేదికలో పేర్కొన్నట్లు చెప్పారు.పెద్దఎత్తున పరిశ్రమల ఏర్పాటు, యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనకు పెద్దపీట వేస్తూ రాష్ట్రంలో సుపరిపాలనతో రామరాజ్య స్థాపనకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రి ఆనం పునరుద్ఘాటించారు.

# రైతును రాజుగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- గత ప్రభుత్వం జగన్ ఫొటోలతో పట్టాదారు పాసుపుస్తకాలను ఇచ్చి రైతులను దగా చేసింది.
- గత ప్రభుత్వం ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలు దొంగనోటుతో సమానంసృష్టించి
- ప్రభుత్వ రాజముద్ర, క్యూర్ కోడ్‌తో నూతన పట్టాలు పంపిణీకి శ్రీకారం చుట్టాం.
- .దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి





**అనుమసముద్రంపేట జనవరి 03 (వార్తప్రభ)** రైతును రాజుగా చూడాలనే దృఢ సంకల్పంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు.శనివారం ఉదయం ఏఎస్‌పేట మండలం హసనాపురం గ్రామంలో రైతుల ఆనందోత్సాహాల నడుమ ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అధికారులతో కలిసి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రైతుల ఇంటి వద్దకే వెళ్లి పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ "మీ భూమి మీ హక్కు" కార్యక్రమం ద్వారా రైతులకు సంపూర్ణ భూ యాజమాన్య హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్ వంటి ఆధునిక భద్రతా ప్రమాణాలతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నామని చెప్పారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గత ప్రభుత్వం గత ముఖ్యమంత్రి ఫోటోలతో ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకాలను రద్దు చేసి ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాలను పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు.అధికారం చేపట్టిన తొలి క్యాబినెట్ సమావేశంలోనే రైతులకు నష్టం కలిగించేలా గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ లటెటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామని గుర్తు చేశారు.గత ప్రభుత్వం కోటి మంది రైతుల భూములకు వారి హక్కులు లేకుండా చేసే విధంగా పనికిరాని పట్టాదారు పాస్ పుస్తకాలను ముద్రించేందుకు ప్రయత్నించిందని ఎన్నికలకు మూడు నెలల ముందే ఈ దుర్మార్గపు ఆలోచనతో 35 లక్షల రైతుల పాస్ పుస్తకాలను మార్చేశారని విమర్శించారు.దొంగ నోటు లాంటి పాత పాస్ పుస్తకాల స్థానంలో ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రతి ఇంటికి పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో పావని తహశీల్దారు అనిల్‌కుమార్ స్థానిక నాయకులు రమేష్ నాయుడు సుధాకర్‌రెడ్డి రవీంద్రారెడ్డి గిరినాయుడు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలికి ఘన నివాళులు

**విజయవాడ పశ్చిజనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యాధరపురం డిపో.ఏపీ పిటిడి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రి.నెం.260/21)రాష్ట్ర అధ్యక్షులు ఎస్పీ.శేషగిరిరావు ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయం వద్ద భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయరాలు, సామాజిక విప్లవకారిని,శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాఎస్పీ శేషగిరిరావు మాట్లాడుతూ పది సంవత్సరాల వయసులోనే జ్యోతిరావు పూలే తో వివాహం జరగటం, సావిత్రిబాయి పూలే లోని తెలివితేటలు గమనించి వారే స్వయంగా విద్యార్థులు నేర్పించి, టీచర్ గా ట్రైనింగ్ ఇప్పించి, ఆనాడు బడుగు బలహీన వర్గాల మహిళలకు విద్య అందని ద్రాక్షగా ఉన్న పరిస్థితుల్లో ప్రత్యేకంగా మహిళల కోసం పాఠశాలలను ఏర్పర్చి విద్యావంతులను చేసిన మహానుభావురాలు శ్రీమతి సావిత్రిబాయి పులే అని గుర్తు చేశారు,దురాచారాలైన బాల్య వివాహాలు, సతీసహగమనం ఇలాంటి వాటికి వ్యతిరేకంగా పోరాడి, వితంతు మహిళలకు ఆసరా కల్పించడానికి ఆశ్రమాలు ఏర్పాటు చేయడం లాంటి సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని




తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ పిటిడి బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్పీ.శేషగిరిరావు, ఏపీఎస్ఆర్టీసీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డి.అంకినీడు, మహిళా సభ్యులు ఉమా, ప్రమీల, యశోద, పుష్పలత బీసీ సభ్యులు సాంబశివరావు, కోటేశ్వరరావు,టి.పూర్ణయ్య, రజక సంఘం నాయకులు వెంకటరామయ్య, మోజెస్, ఉమామహేశ్వరరావు, టి.పి యాదవ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## సి.ఎస్.బి. ఎ.సి.పి గా బాధ్యతలు స్వీకరించిన సత్యానందం పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఏ.సి.పి. పి. సత్యానందం





**విజయవాడ పశ్చిజనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్.టి.ఆర్. జిల్లా సి.ఎస్.బి .ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న పి.సత్యానందం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసుగా పదోన్నతి పొందారు. ఈ నేపథ్యంలో పి.సత్యానందం ని ఎన్.టి .ఆర్.జిల్లాకు అటాచ్ చేశారు.ఈ సందర్భంగా నూతన ఏ.సి.పి. పి.సత్యానందం సిటీ స్పెషల్ బ్రాంచ్ కార్యాలయం నందు బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంధించారు.

## భారత మహిళల విద్యాదీపం సావిత్రి బాయి పూలే




**రెడ్డిగూడెం జనవరి 3(వార్తాప్రభ ప్రతినిధి) :** భారత దేశంలో ఉన్న మహిళల కోసం, వారి హక్కుల కోసం, వారి విద్య కోసం అహర్నిశలు కృషి చేసిన మ న్నత వ్యక్తి సావిత్రి బాయి పూలే అని విశ్వజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, రిటైర్ ఉపాధ్యాయిని ఎస్ లిల్లెమ్మ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెం మండలం కేంద్రంలో గల ఎంపిపి పాఠశాల (మెయిన్) నందు ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు చాట్లవిజయకుమార్ ఆధ్వర్యంలో భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు,, సామాజిక వేత్త సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, ఉపాధ్యాయులు శ్రీను, అరుణ, లక్ష్మీపతి, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతోబాధపడుతున్న ఇంటూరిని పరామర్శించిన సీపీఐ జిల్లా కార్యదర్శి



**పెనుగంచిప్రోలు, జనవరి3 (వార్త ప్రభ)** గతం లో కమ్యూనిస్ట్ పార్టీ నియోజకవర్గం కార్యదర్శి గా పనిచేసి ప్రస్తుతం అనారోగ్యంతో తో బాధపడుతున్న కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు ఇంటూరి. నాగేశ్వరరావు ను శనివారం ఎన్ టీ ఆర్ జిల్లా కమ్యూనిస్ట్ పార్టీ ( సీపీఐ)ప్రధాన కార్యదర్శి దో నే పూడి. శంకర్ ఇంటూరి గృ హం కు వెళ్లి ఆయన యోగ క్షే మాలు తెలుసుకొని ఆయన ఆరోగ్యం గురించి ఆయన భార్య మాజీ ఎం పి టీ సి ఇంటూరి భారతి ని అడిగితెల్సుకున్నారు. వీరు కుమార్డు ఇంటూరి ప్రవీణ్ ప్రస్తుతం 7 వార్డుమెంబర్ గా సీపీఐ తరుపున గెలిచి కొనసాగుతున్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు వలం కొండ. బ్రాహ్మం, మాజీ ఎం పిపి పొన్నం నరసింహారావు, జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు బుట్టి రాయప్ప, కటారపు కన్నయ్య,ఆర్ టీ సి మీరా నాగులు,గడ్డం శ్రీనివాసరావు. రాము తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ని దర్శించుకున్న ఉత్సవ కమిటీ సభ్యులు

**..పెనుగంచిప్రోలు,జనవరి 3( వార్త ప్రభ)** శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్న నూతన ఉత్సవ కమిటీ సభ్యులు చుంచు రమేష్, పాకాలపాటి అనసూయ, గుగులోతు రమేష్, పి. జోష్మా ప్రియాంక, గజ్జి పెద్ద ఆంజినేయులు, ఓర్సు సూరమ్మ, కర్ణాటి కవిత, తన్నీరు గోపినాద్, కల్లూరి శ్రీ వాణి. సర్పి నేని అప్పారావు, కొల్లిపాక హై మావతి, కే. విజయలక్ష్మి, శనగవరపు వెంకటేశ్వరరావు ( శాస్త్రి) లకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి వేద ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. జనవరి 5, 2026 ఉత్సవ కమిటీ సభ్యులు అమలులో ఉండునని ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు ఈఓ బి. మహేశ్వర రెడ్డి తెలియజేశారు..



# సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా చేయండి-జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి):**ఈనెల 5 వ తేదీ నుండి 11వ తేదీ వరకు నగరంలోని చింతగుంటపాలెంలో నిర్వహిస్తున్న ఉచిత యోగా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ యోగాసభ మచిలీపట్నం శాఖ చింతగుంటపాలెం దివ్య యోగ మందిర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత యోగా శిక్షణ, చికిత్స శిబిరం పై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా సాధన తో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చన్నారు అవయవాలు ఉన్నంతవరకు యోగాసనాలు వేయాలని, ప్రాణాలు ఉన్నంతవరకు ప్రాణాయామం చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిళ్లను తట్టుకునేందుకు మానసికంగా ఆధ్యాత్మికంగా ప్రశాంతంగా ఉండేందుకు యోగా ఎంతగానో తోడ్పడుతుందన్నారు. యోగ సాధన తో ఆరోగ్యపరంగా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఈ ఉచిత యోగా శిక్షణ కార్యక్రమం ఉదయం 5:30 గంటల నుండి 8 గంటల వరకు ఉత్తర భారత్ నుండి విచ్చేయుచున్న యోగా నిష్ణాతులు, నిపుణులచే నిర్వహించబడుతుందన్నారు.ఈ అవకాశాన్ని ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.



అనంతరం ఏపీ యోగసభ మచిలీపట్నం శాఖ ప్రధాన కార్యదర్శి, యోగా గురువులు మాట్లాడుతూ యోగా గురువులు శ్రీ ములకరాజ్ జి మహారాజు వారి 127 వ జయంతి మ త్సవములు పురస్కరించుకొని ఉత్తరాది నుండి వస్తున్న కార్యనిర్వాహక యోగాచారిణి దమయంతిజీ వారి సమక్షంలో ఈనెల 5 వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఉచిత యోగా శిక్షణ చికిత్స శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. నిగూఢమైన అతి రహస్యమైన యోగా శాస్త్రమును బోధించి యోగ ప్రక్రియలను నేర్పించి లోక కల్యాణార్థం ఆవిర్భవించిన మహాప్రభువు శ్రీరామలాల్ జి పరమ కృపకు పాత్రులైన వారు శ్రీ ములక్ రాజు జి మహారాజ్ వారన్నారు. శ్రీ ములకరాజ్ జీ వారు శ్రీరాంలాల్ ప్రభుజి వారి యోగ పరంపరలో యావత్ భక్తులందరికీ శిక్షణ ఇచ్చి తద్వారా శారీరక రుగ్మతలను పోగొట్టి మంచి ధ్యానస్థితిని ప్రసాదించినారన్నారు. ఈ ఉచిత యోగా శిక్షణ శిబిరంలో 5 వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఉదయం ఐదున్నర నుండి 8 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు మందులు లేకుండా యోగ చికిత్స ద్వారా రక్తపోటు, మధుమేహం, సయాటికా నొప్పులు, కీళ్ల నొప్పులు ఆస్తమా నరముల బలహీనత, అధిక బరువు తదితర అనేక వ్యాధులను ప్రాణాయామములు యోగాసనములు ద్వారా నివారించేందుకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో క్ష్మలు, పురుషులకు ప్రత్యేకంగా యోగ శిక్షణ తో పాటు చికిత్స చేస్తారన్నారు. మహిళలకు ప్రత్యేకంగా మహిళల శిక్షణ ఇవ్వబడుతుందన్నారు ఈనెల 11వ తేదీన ఆదివారం ఉదయం 9 గంటలకు తిలక ధారణ, 10 గంటలకు పురవీధులలో శోభాయాత్ర, అనంతరం మధ్యాహ్నం 1:30 గంటలకు భోజన ప్రసాద వినియోగం ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు జి గురునాథ్ బాబు, మద్దాల చింతయ్య, సమాచార పౌర సంబంధాల శాఖ డిడి యమ్.వెంకటేశ్వర ప్రసాద్, యోగ సభ్యులు ఆర్ దుర్గాప్రసాద్, జగన్మోహన్రావు పాల్గొన్నారు.

## అద్దంకి నాంచారమ్మ హుండీ ఆదాయం రూ. 2,96,121/-



**కోడూరు, జనవరి 3 (వార్తా ప్రభ)** :విశ్వనాథపల్లి కృష్ణా నది తీరాన కొలువై ఉన్న శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి ఆలయ హుండీ ఆదాయం గత మూడు నెలలకు గాను రూ 2,96,121/- వచ్చినట్లుఆలయ ఆలయ కార్య నిర్వహణ అధికారి యం జయశ్రీ తెలిపారు. శనివారం మచిలీపట్నం దేవాదాయ ధర్మాదాయ అధికారి కె.వి సాయిబాబు పర్యవేక్షణలో హుండి లెక్కించామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## మినుము పొలాల్లో కోతుల బీభత్సం

### కోడూరు రైతులకు తీరని నష్టం



**కోడూరు, జనవరి 3 (వార్తా ప్రభ)** :కోడూరు మండల పరిధిలోని తుంగపల్లెమ్మ గుడి సమీప ప్రాంతాల్లో మినుము చల్లిన పొలాలలో కోతులు బీభత్సం సృష్టిస్తున్నాయి. వందల సంఖ్యలో ఉన్న కోతులు పొలాల్లోకి దూసుకెళ్లి మినుము మొక్కలను పీకివేయడంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఇప్పటికే సాగు ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఈ దాడులు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. వెంటనే అధికారులు స్పందించి కోతుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## సావిత్రిబాయి పూలే జన్మదినమే జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరపాలి.

### గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి



**.గన్నవరం,జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారతీయ విద్యా చరిత్రలో తొలి పంక్తి సావిత్రిబాయి పూలే పేరుతోనే మొదలవుతుందనీ,విద్యను కేవలం జ్ఞానం కాదు, సామాజిక విముక్తి సాధనంగా మార్చిన ఆ మహనీయురాలి జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం భారత విద్యా తాత్త్వికతకు కొత్త అర్థం ఇస్తుందని గన్నవరం జెడ్పీటీసీఅన్నవరపు ఎలిజబెత్ రాణి అన్నారు. ఈ రోజు గన్నవరం నియోజకవర్గం వైఎస్ఆర్ కార్యాలయంలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో అన్నారు.సావిత్రిబాయి శిక్షకురాలు కాదు, సామాజిక విప్లవకారిణి అన్నారు.1848లో పూణేలో తొలి బాలికల పాఠశాల ద్వారా దళిత-బహుజన సమాజానికి విద్యా ద్వారాలు తేరిచారని, జాతి-లింగ వివక్షకు నేరుగా సవాలు చేశారని,విద్య అంటే అవకాశం కాదు, హక్కు అని భారతదేశానికి మొదటగా నేర్పింది సావిత్రిబాయే అన్నారు.ఆమె ఎదుర్కొన్న ప్రతిఘటన ఆమె నిలిపిన ఆదర్శంపాఠశాలకు వెళ్తున్న ఆమెపైరాళ్లు, మట్టి, మలమూత్రం వేయించిన కధిపతులు.ఆ సందర్భంగా ఆమె చెప్పిన మాట ఒక్కటే "నేను వెనుతిరిగితే, ఒక తరం వెనుకబడుతుంది."ఇదే భావజాలం ఆమెను విద్యా సమానత్వ ఉద్యమానికి ప్రథమ దీప్తిగా నిలబెట్టింది అన్నారు.జాతీయ గుర్తింపు ఎందుకు అవసరం?సావిత్రిబాయి జన్మదినాన్నిజాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం అంటేసమానత్వం ఆధారిత విద్యకు సాంస్కృతిక న్యాయం చేయడం అణగారిన వర్గాల కృషికి గౌరవం ఇవ్వడంగురువు పాత్రను కేవలం బోధకత్వం నుంచిసామాజిక బాధ్యత దిశగా విస్తరించడం ఆమే చేసిన త్యాగం.బాలికల విద్యకు ప్రేరణ ప్రభుత్వ విద్యా విధానాల్లో సమానత్వం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ గన్నవరం పట్టణ అధ్యక్షుడు యం వెంకటేశ్వరరావు,ప్రకాష్, అన్నవరపు జయ లక్ష్మి, కునపరెడ్డి రజినీ, ఆఫీస్ ఇంచార్జ్ వెంకటేశ్వరావుగారు పాల్గొన్నారు.

## పదిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధ్యమే

### .విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపాలి

**మచిలీపట్నం జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నిర్దిష్ట ప్రణాళికతో పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధ్యమేనని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం నగర పరిధిలోని కృష్ణా విశ్వవిద్యాలయంలోని అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన మార్చ్ 2026 పదవ తరగతి విద్యార్థుల వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. దీనికోసం ప్రతి పాఠశాలకు ఒక జిల్లా అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించామని, వారు వారికి కేటాయించిన పాఠశాలను సందర్శించి, పదవ తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపాలి అని సూచించారు. ముఖ్యంగా ప్రతి అధికారి, వారి పాఠశాలలో చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి జాబితా తయారు చేయాలని, వారు ఏఏ సబ్జెక్టుల్లో బలహీనంగా ఉన్నారో సంబంధిత తరగతి ఉపాధ్యాయుల సహకారంతో తెలుసుకుని, దాని ప్రకారం ఆ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.కేవలం స్లిప్ టెస్ట్ లు మాత్రం పెట్టడమే కాకుండా ఆ విద్యార్థి చదువులో వెనుక పడటంలో ఉన్న ప్రతికూల కారకాలు తెలుసుకోవాలని, ముఖ్యంగా కుటుంబ పరంగా విద్యార్థిని ఏమైనా




కలవరపెట్టే అంశాలు ఉన్నా వారి తల్లిదండ్రులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, అవసరమైతే పరీకాలం సమయంలో అటువంటి విద్యార్థులను బంధువుల గృహాల్లో ఉంచే విధంగా చూడాలన్నారు. తద్వారా ఆహ్లాదకర వాతావరణం కల్పించడం ద్వారా విద్యార్థులు ప్రశాంతంగా చదివి ఉత్తీర్ణత పొందుతారని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కూన రాంజీ, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నూరుసంవత్సరాల ఘనమైన చరిత్ర కలిగిన పార్టీ

# భారత కమ్యూనిస్టు పార్టీ -దోనేపూడి శంకర్




**.పెనుగంచిప్రోలు, జనవరి 3( వార్త ప్రభ )** భారత కమ్యూనిస్టు పార్టీ నూరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాల ముగింపులో భాగంగా మండల కేంద్రమైన పెనుగంచిప్రోలు లోని కర్ల లింగయ్య కళా భవన్ సీపీఐ కార్యాలయం వద్ద భారీ సభను ఏర్పాటు చేశారు. మండలంలోని ముచ్చింతాల మరియు అనిగండ్లపాడు గ్రామాల నుండి భారీ స్థాయిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముచ్చింతాల గ్రామం నుండి బయలుదేరిన బైక్ ర్యాలీ మున్నేరు మీద గల వంతెన పై చూపులకు ఎర్రజెండా రెపరెపలు ఉత్తేజాన్ని కలిగించినవి. ర్యాలీ గా వచ్చి పెనుగంచిప్రోలు మరియు ముచ్చింతాల మరియు అనిగళ్ళ పాడు గ్రామాల భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించా శారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్టీఆర్ జిల్లా సిపిఐ ప్రధాన కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ.... నూరు వసంతాల చరిత్ర కలిగినటువంటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని విద్యార్థి కార్మిక సంఘటిత యువజన మహిళా సంఘాలను ఏర్పాటు చేసి సమాజ అభివృద్ధికి తోడ్పడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ యే నని అనేక భూ పోరాటాలు చేసి అనేకమంది తెలంగాణ వీర సాయుధ పోరాటానికి మద్దతు తెలపడం ద్వారా వందల మందికి భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్ట్ ల కే ఉందని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఇసుమంత త్యాగం చేయని భారతీయ జనతా పార్టీ మరియు ఆర్ఎస్ఎస్ సంఘ పరివారిశక్తులు, మహాత్మా గాంధీని చంపిన గాడ్సే వారసులు రాజ్యాన్ని ఏలుతున్నారని అన్నారు.... పంచభూతాలను సైతం ఆదానీ అంబానీల దేశాలుగా మారుస్తున్నారని... ఎవరైతే పేద ప్రజల కోసం కమ్యూనిస్టులు



పోరాటాలు చేస్తున్నారు వారి పైన తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని... వైజాగ్ లో యువజన కార్మిక సంఘాలపై పిడి యాక్ట్ నమోదు చేయడం అత్యంత హేయమైన చర్య అని... రాజ్య హింస ప్రభలుతున్న ఈ నేపథ్యంలో కార్మిక కర్షక యువకులు మరియు ఉత్సాహవంతులై నటువంటి యువత భవిష్యత్తు తరాల్లో భారత కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతంగా చేయడానికి కృషి చేయాలని ఆయన అన్నారు.... సంఘవిద్రోహక శక్తులు భారత కమ్యూనిస్టు పార్టీని అణిచివేయడానికి ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినా సరే వాటిని అధిగమించి పేదల పన నిలబడి పోరాడుతామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు చుండూరు సుబ్బారావు, పార్టీ కార్యవర్గ సభ్యులు బుట్టి రాయప్ప. సీనియర్ సీపీఐ నాయకులు వల్లం కొండ బ్రహ్మం . మాజీ ఎంపిపి పొన్నం నరసింహారావు. చల్లాల. శివాజి ( సిద్ధాంతి ) పద్మాల. వెంకటేశ్వరరావు. నం బూరి. చలపతి. నియోజకవర్గ సహాయ కార్యదర్శి కనకపుడి బాబురావు జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి .అంబోజి శివాజీ, రమేష్, జానీ. నాగులమీరా. ఆర్టీసీ మీరా.నాగులు. పద్మాల. మునసాబు. జక్కులూరి వెంకటేశ్వర్లు. నాలాగార్ల పెద్ద లింగయ్య.వేల్పుల కాంతయ్య.ఇంటూరి. ప్రవీణ్. కటారపు కన్నయ్య. గడ్డం శ్రీనివాసరరావు. నాగే శ్వర రావు, వలం కొండ భాస్కర రావు. ముల్లపాటి వెంకటేశ్వర్లు. కనకపుడి మరియమ్మ, జక్కులూరి వెంకటరావమ్మా మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ముందుగా కర్ల లింగయ్య కళా భవన్ పై చుండూరు సుభారావు ఎర్ర జెండా ను ఎగురావేయగా కార్యాయం ముందు అ మర వీరుల స్తూపం పై దో నే పూడి శంకర్ అరుణపతాకాని ఎగురవేసి అమర వీరులకి నివాళ్లులు అర్పించిన్నారు.

## మత్స్యకారుల సంక్షేమం, జీవనోపాధికి ప్రభుత్వం చర్యలు

### మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కృష్ణానదిలో 7.5 లక్షల చేపపిల్లలు విడుదల



**ఇబ్రహీంపట్నం, జనవరి 03(వార్తా ప్రభ ప్రతినిధి):**మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి కోసం కృష్ణానదిలో భారీసంఖ్యలో చేప పిల్లల్ని విడుదల చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు.ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద గంగపుత్రులతో కలసి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కృష్ణానదిలో శనివారం చేపపిల్లలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ




కృష్ణానదిలో మత్స్యసంపదను పుష్కలంగా పెంపొందించే క్రమంలో ప్రతి ఏడాది మత్స్యశాఖ ద్వారా చేపపిల్లలను విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. తాజాగా 7.5 లక్షల చేపపిల్లలను కృష్ణానదిలో విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. 7.5 లక్షల చేప పిల్లలలో సుమారు 70 శాతం బ్రతుకుతాయని అన్నారు. 70 శాతం బ్రతికితే 5.25 లక్షల చేప పిల్లలు c7c నెలలలో 5.25 లక్షల కేజీలుగా ఎదుగుతాయన్నారు. దీని ద్వారా ఒక కేజీ చేప 100రూపాయలకు గాను రూ.5.25 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. తద్వారా మత్స్యకార రంగంపై, చేపల వేటపై ఆధారపడిన సుమారు 5 వేల మత్స్యకారులకు జీవనోపాధి లభిస్తుందన్నారు.మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ముందడుగు వేసేలా ప్రోత్సాహం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ), కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ మరియు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారిని చక్రాణి,ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చేజర్ల హై స్కూల్ లో రక్తదానం శిబిరంరెడ్ క్రాస్ ఆధ్వర్యంలో 350 మంది విద్యార్థులకు బ్లడ్ గ్రూపులు నిర్ధారణ



**చేజర్ల జనవరి 03 (వార్తప్రభ)** మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం చేజర్ల మండల రెడ్ క్రాస్ సభ్యులు ఆధ్వర్యంలో బ్లడ్ గ్రూపింగ్ మరియు రక్త దాన శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చేజర్ల మండల విద్యాశాఖ అధికారి జి.ఇందిర విచ్చేయడం జరిగింది. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రావణ్ కుమార్ మరియు స్టేట్ బ్యాంక్ చేజెర్ల శాఖ బ్రాంచ్ మేనేజర్ సురేంద్ర రక్త దాన కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే అనంతరం రక్తదానం యొక్క ప్రాముఖ్యతను గురించి మరియు రక్త గ్రూపులు గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుమారు 350 మంది విద్యార్థుల రక్త నమూనాలు సేకరించి వారికీ వారి యొక్క బ్లడ్ గ్రూప్ తెలియజేయడమైనది.ఈ కార్యక్రమంలో హై స్కూల్ విద్యార్థులతో పాటు విజ్ఞాన్ జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కాలేజీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



**మచిలీపట్నం జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి).**క్రాంతిజ్యోతి సావిత్రి భాయి పూలే 195 వ జయంతి వేడుకలు ను కృష్ణా విశ్వవిద్యాలయం లో ఘనంగా నిర్వహించారు. శనివారం ఎన్ఎస్-ఎస్ విభాగం ఆధ్వర్యములో నిర్వహించిన కార్యక్రమంలో సావిత్రి భాయి పూలే చిత్రపటానికి ఉపకులపతి ఆచార్య కె రాంజీ, జిల్లా విద్యాశాఖాధికారి సుబ్బారావు లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కె. రాంజీ మాట్లాడుతూ మహిళలకు విద్య అవశ్యకత ను గుర్తించిన పూలే దంపతులు దేశంలో మొదటి మహిళా పాఠశాల, వసతి గృహం ను ఏర్పాటు చేసిన మ న్నతులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం.శ్రావణి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు

### *మహిళా ఉపాధ్యాయినులకు సన్మానం*



**పెనుగంచిప్రోలు, జనవరి 3( వార్త ప్రభ)** భారత దేశంలో తొలి బాలికల పాఠశాల ప్రారంభించి, మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన సావిత్రిబాయి పూలే సేవలు ఆదర్శప్రాయమని స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం నక్కా బాబురావు అన్నారు. శనివారం నాడు సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని పెనుగంచిప్రోలు బాలికల ఉన్నత పాఠశాలలో బాబురావు ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి ఉత్సావాలను ఘనంగా శనివారం నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ బాలికల విద్యను ప్రోత్సహించడంలో సావిత్రిబాయి ఎదుర్కొన్న అడ్డంకులు, అవమానాలను తెలిపారు. సత్యశోధక్ సమాజ్ ద్వారా భర్త మహాత్మా జ్యోతిబాపూలే అడుగుజాడల్లో ఆమె చేసిన సేవలను వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కూచిపూడి సంతోష భారతి, చిగురుపాటి ప్రమీలారాణిలను ఘనంగా సత్కరించారు. విద్యార్థుల చేతుల మీదుగా వారిని సత్కరించడం విశేషం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేగినేటి వెంకటరమణ, ముక్కా సత్యనారాయణ, జీవి రావు, పాకాలపాటి ఉష, స్వర్ణలత ,వాణి, స్వాతి శిల్ప , త్రివేణి తదితరులు పాల్గొన్నారు..

## ద్విచక్ర వాహనాలు ఢీ



**మచిలీపట్నం జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం నుండి రుద్రవరం వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని, చిన్నాపురం నుండి వస్తున్న ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది. మహిళకు, సంవత్సరం బాలుడికి తీవ్ర గాయాలు. బాలుడు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడకు తరలించారు. సేకరించిన సమాచారం ప్రకారం హైదరాబాదు నుండి కిరణ్ ,మహాలక్ష్మి , దేవాన్ష్ రాజుపేట బంధువుల ఇంటికి వచ్చారు. బంధువులకు రుద్రవరంలోని జగనన్న ఇల్లు సాంక్షన్ కావడంతో శనివారం ఇల్లును చూడటానికి వెళ్లారు. మచిలీపట్నం నుండి రుద్రవరం వెళ్లే సమయంలో చిన్నాపురం నుండి వస్తున్న ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనం తో ఢీ కొట్టారు. గాయాలైన మహిళను బాలుడను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అనంతరం అందరిని మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ కు రిఫరల్ చేశారు.

# మానసిక ఒత్తిడి తగ్గించి శారీరక ఆరోగ్యం పెంపొందించడంలో క్రీడలు కీలకం - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

● ఘనంగా ప్రారంభమైన ప్రభుత్వ ఉద్యోగుల గోదావరి క్రీడా ఉత్సవాలు ● డిఎన్ఆర్ కళాశాల క్రీడా మైదానంలో క్రీడాజ్యోతి వెలిగించి 2 రోజుల పోటీల ప్రారంభం ● 9 క్రీడాంశాల్లో 235 బృందాలు, 56 మంది అథ్లెటిక్స్





**భీమవరం, జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మానసిక ఒత్తిడిని తగ్గించి శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్న గోదావరి క్రీడా ఉత్సవాలను శనివారం డిఎన్ఆర్ కళాశాల క్రీడా మైదానంలో క్రీడాజ్యోతి వెలిగించి ఘనంగా ప్రారంభించారు. శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు జరుగుతున్న ఈ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో మండల, డివిజన్ స్థాయిల్లో విజేతలుగా నిలిచిన బృందాలు పాల్గొంటున్నాయి. క్రికెట్, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, టెన్నిస్ కాయిట్, త్రో బాల్, క్యారమ్స్, షాట్ పుట్ తదితర 9 క్రీడాంశాల్లో మొత్తం 235 బృందాలు, 56 మంది అథ్లెటిక్స్ పోటీపడుతున్నారు.ప్రారంభ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి క్రీడాజ్యోతిని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డికి అందించగా, ఆయన దాన్ని వివిధ జిల్లా అధికారులకు అందిస్తూ తిరిగి కలెక్టర్‌కు అందించారు. ఇది ఐక్యత, క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబించేలా సాగింది. అనంతరం క్రీడాకారులందరితో డిఎస్డివో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక యుగంలో ప్రభుత్వ ఉద్యోగులు నిరంతర పనిభారంతో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, అలాంటి పరిస్థితుల్లో క్రీడలు శారీరక, మానసిక ఉత్సాహాన్ని పెంచుతాయని అన్నారు. శాఖల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడేలా, ఉద్యోగులకు ఆటవిడుపు కల్పించాలనే లక్ష్యంతో జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో గోదావరి క్రీడా ఉత్సవాలను రూపకల్పన చేశామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఉద్యోగులు క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, గోదావరి క్రీడా ఉత్సవాలను తొలుత మండల, డివిజన్ స్థాయిల్లో నిర్వహించి, ప్రతిభ చూపిన బృందాలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశామని చెప్పారు. ప్రతి ఉద్యోగి ఫిట్‌నెస్‌పై దృష్టి సారించి క్రీడలను జీవన విధానంగా మలుచుకోవాలని సూచించారు. క్రీడలకు అధికారికంగా శ్రీకారం చుట్టేందుకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ క్రికెట్‌లో పాల్గొనగా, కలెక్టర్ బ్యాటింగ్ చేయగా చదలవాడ భరత్ బౌలింగ్ చేశారు. అనంతరం వాలీబాల్, టెన్నిస్ కాయిట్ పోటీలను కూడా స్వయంగా ఆడి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి, ఆర్డీఓలు కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఖతీబ్ కౌసర్ బానో, దాసిరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోపికా గీతం (తిరుప్పావై)

**ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం**

**పాశురం - 20**



"ముప్పత్తు మూవర్ అమరర్కు మున్ శెన్రు
కప్పమ్ తవిర్కుమ్ కలియే తుయిలెళాయ్
శెప్పముడైయాయ్ తిలుడైయాయ్ ! శెట్రార్కు
వెప్పమ్ కొడుక్కుమ్ విమలా తుయిలెళాయ్
శెప్పన్న మెన్ములైచ్చెవ్వాయ్ చ్చిరు మరుంగుల్
నప్పిన్నై నంగాయ్ ! తిరువే ! తుయిలెలాయ్
ఉక్కముమ్ తట్టొళియుమ్ తన్దున్ మణాళనై
ఇప్పోదే యెమ్మై నీరాట్టేలే రెమ్బావాయ్."

వివరణ: వీర కృష్ణుడు – నీలాదేవి అనుగ్రహం

గత పాశురంలో దీపపు కాంతులలో దంపతులిద్దరినీ చూసిన గొల్లభామలు, ఈ పాశురంలో కృష్ణుని పరాక్రమాన్ని, నీలాదేవి సౌందర్యాన్ని కీర్తిస్తూ, వారి కోరికలను విన్నవిస్తున్నారు.

**1. కృష్ణుని వీరత్వం – ఆశ్రిత రక్షణ:**"ముప్పది మూడు కోట్ల దేవతలకు (ముప్పత్తు మూవర్) ఆపద రాకముందే, వారి కంటే ముందుగా వెళ్ళి, వారి భయాన్ని/వణకును (కప్పమ్) పోగొట్టే మహావీరుడా! ఓ సమర్థుడా (కలియే)! నిద్రలే.శత్రువుల గుండెల్లో భయం అనే వేడిని (వెప్పమ్) పుట్టించేవాడా! కానీ భక్తుల పాలిట మాత్రం ఎటువంటి దోషం లేని నిర్మలుడా (విమలా)! ఇకనైనా మేల్కొనుము."

**2. నప్పిన్నై సౌందర్య వర్ణన:**"బంగారు కలశాల వంటి సౌందర్యం, దొండపండు వంటి ఎర్రని పెదవులు, అతి సన్నని నడుము కలిగిన ఓ నప్పిన్నై పిరాట్టీ! ఓ పూరు?రాలా (నంగాయ్)! సాక్షాత్తు లక్ష్మీ స్వరూపమా (తిరువే)! దయచేసి నిద్రలేవమ్మా."

**3. గోపికల కోరిక – మంగళ స్నానం:**

"అమ్మా! మేమొచ్చింది కేవలం వ్రత సామాగ్రి కోసమే కాదు. మాకు కైంకర్యం చేయడానికి కావలసిన విసనకర్రను (ఉక్కముమ్), అద్దాన్ని (తట్టొళియుమ్) ప్రసాదించు. అంతకంటే ముఖ్యంగా, నీ భర్త అయిన ఆ కృష్ణుని తో మాకు ఇప్పుడే మంగళ స్నానం (నీరాట్టే) చేయించు. అనగా, ఆ స్వామి కల్యాణ గుణాలనే సముద్రంలో మమ్మల్ని ముంచెత్తి, ఆయన అనుభవాన్ని మాకు ప్రసాదించు."

సందేశం – పరిపూర్ణ శరణాగతి

ఈ పాశురం భగవంతుని రక్షక స్వభావాన్ని మరియు అమ్మవారి పురుషకారాన్ని (సిఫార్సును) సంపూర్ణంగా ఆవిష్కరిస్తుంది. **భయ నివారణ**: భగవంతుడు మన కష్టాలు రాకముందే గమనించి రక్షించేవాడు (మున్ శెన్రు). ఆయన అండ ఉంటే దేవతలకైనా, మానవులకైనా భయం ఉండదు.

అమ్మవారి పాత్ర: కృష్ణుని చేరడానికి కావలసిన అర్హతను, ఉపకరణాలను (అద్దం, విసనకర్ర – అంటే జ్ఞానం, సేవ) అమ్మవారే ప్రసాదిస్తుంది.

నీరాట (స్నానం): ఇక్కడ స్నానం అంటే నీళ్లతో చేసేది కాదుబీ కృషా?నుభవం అనే ఆనంద సాగరంలో మునిగి తేలడం.

**భక్తుల పిలుపు:**"ఓ నప్పిన్న పిరాట్టీ! నీవు లేచి ఆ స్వామిని లేపితేనే మాకు ఈ రోజు పండుగ. మాకు సేవ చేసుకునే భాగ్యాన్ని, స్వామి సాన్నిధ్యాన్ని ప్రసాదించు తల్లీ!"

**ఆండాళ్ తిరువడిగలే శరణం**

**రచయిత: వై.ఎస్. యాదవ్,చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

# వాసవి మాత దీవెనలు ప్రతి ఒక్కరీ పై ఉండాలి

**కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ ప్రత్యేక పూజలు**



**శేరిలింగంపల్లి,జనవరి 3 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్పలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో పుష్య పౌర్ణమి సందర్భంగా ప్రభాకర్ గుప్త దంపతులు నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అనంతరం మాశెట్టి గంగయ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ ఆ వాసవి మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయురారోగ్యాలతో, అష్టశ్వర్యాలతో వెదజిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాశెట్టి ప్రభాకర్ గుప్తా,వార్డు మెంబర్ శ్రీకళ,పుల్లా కుమార్ గుప్తా,కె వీరేష్ గుప్తా,నరేష్ గుప్తా,దారం రమేష్ గుప్తా,ఎన్ శ్రీనివాస్ గుప్తా, ఎం సంతోష్ కుమార్ గుప్తా,కె ప్రవీణ్ కుమార్ గుప్తా,కె వెంకటేష్ గుప్తా,పి సుమంత్ కుమార్ గుప్తా,ఎం లక్ష్మణ్ గుప్తా,మరియు ఆర్యవైశ్య సంఘం పాపిరెడ్డి కాలనీ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని డివిజన్ లలో కాషాయ జెండా ఎగర వేద్దాం

**కార్యకర్తలకు బిజెపి నేతల దిశ నిర్దేశం**



**శేరిలింగంపల్లి,జనవరి 3 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ శ్రీ పరిధిలోని అన్ని డివిజన్ లో కాషాయపు జెండా ఎగరాలని డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. డివిజన్లోని శక్తి కేంద్ర ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం మియాపూర్ ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అర్బన్ ఇన్చార్జి ఆలే భాస్కర్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనంపల్లి శ్రీనివాస్ రెడ్డి శేర్లింగంపల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి అయినటువంటి మైపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు పార్టీ సీనియర్ నాయకులు బాల్తి అశోక్ గారు రాజమళ్ళ నాగేశ్వర్ గౌడ్,జిల్లా సెక్రెటరీ మాణిక్ రావు మనోహర్ ఆకుల మహేష్,కుమారస్వామి విజేందర్ సింగ్ గుండె గణేష్ ముదిరాజ్ కిరణ్ కుమార్ రెడ్డి రాజేష్ గౌడ్ చందు శివారెడ్డి రామకృష్ణారెడ్డి రత్నకుమార్ ఆంజనేయులు నాగేశ్వరరావు డి ప్రసాద్ ఎం సురేష్ శివరాజ్ బాబు వినోద్ కే ప్రసాద్ వెంకట్ సిద్దు ఠాగూర్ వెంకట్ రాము శ్రీధర్ చోటారాం సోను డేవిడ్ ప్రసన్న కమల్ పాండే సత్యనారాయణ అప్పారావు కాసిం రెడ్డమ్మ లక్ష్మి ముఖేష్ రవికాంత్ సుమన్ శీను బజరంగ్దళ్ శ్రీధర్ రెడ్డి అనిల్ దత్తు రవీంద్ర నాయక్ అభి మరియు అన్ని మోర్చా అధ్యక్షులు బీజేవైఎం ఆకుల మన్యం ఓ బి సి మోర్చా బాలు యాదవ్ ఎస్టి మోర్చా రవీందర్ నాయక్ ఎస్సి బసవ శివ మహిళా మోర్చా మాధురి,మైనార్టీ మోర్చా రురాసింగ్ మరియు పార్టీ సీనియర్ మహిళా కార్యకర్తలు సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక రుగ్మతలపై సమరభేరి మోగించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే

● విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌బీసీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195జయంతి వేడుకలు ● ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎంపీ కేశినేని శివనాథ్





**విజయవాడ పశ్చిజనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సామాజిక రుగ్మతలపై సమరభేరి మోగించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. సావిత్రిబాయి పూలే 195 జయంతిని పురస్కరించుకుని శనివారం పశ్చిమ నియోజవర్గం చిట్టినగర్ లోని రాకేష్ పబ్లిక్ స్కూల్ లో ఇంటర్ నేషనల్ బిసి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల మ త్సవ కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్నలతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం బెస్ట్ టీచర్ అవార్డ్ కు ఎంపికైన మోలానా ఆజాద్ ఊర్దూ మున్సిపల్ హైస్కూల్ టీచర్ వి.రాధిక, గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ జె.నిర్మల, ఎస్.ఎన్.ఎమ్.సి ఉర్దూ గర్ల్స్ హైస్కూల్ టీచర్ వి.జయలక్ష్మి, ఆర్.జి.ఎమ్.సి.హెచ్ స్కూల్ టీచర్ టి.నళిని, గాంధీ మున్సిపల్ హైస్కూల్ టి.భరత్ లక్ష్మి, ఎస్.ఎన్.ఎమ్.యు ఉర్దూ గర్ల్స్ హైస్కూల్ టీచర్ డి.రత్న కుమారి, పి.ఎస్.ఎమ్. గర్ల్స్ హైస్కూల్ టీచర్ యం.గ్రేస్, మహ్మద్ అలీపురం మున్సిపల్ హైస్కూల్ టీచర్ యం.కళ్యాణి, మోలాజా ఆజాద్ ఉర్దూ మున్సిపల్ హైస్కూల్ పి.యశోద దేవి, ఎస్.పి.ఎస్.ఎమ్.హెచ్ హైస్కూల్ రిటైర్డ్ టీచర్ కె.రేణాకా దేవి లకు ఎంపీ కేశినేని శివనాథ్ మెమొంటో, సర్టిఫికెట్ అందజేసి శాలువ తో సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్నో అవమానాలు, అవహేళనలను అధిగమించి మహిళలకు చదువు, సంస్కారం నేర్పిన సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సమాజంలో మహిళా సాధికారతకు కృషి చేసిన మహనీయులు అన్నారు.దేశంలోనే తొలి సారిగా మహిళా సాధికారతకు కృషి చేసినటువంటి సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని టిడిపి మహిళా సాధికారత కొరకు నిరంతరం కృషి చేస్తుందన్నారు. , సావిత్రిబాయి పూలేని ఆదర్శం గా తీసుకొని ప్రతి ఉపాధ్యాయులు అంకితభావంతో కృషియాలన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఇంజనీర్ పరవస్తు చిన్నయ సూరి పీఠం చైర్మన్ టి శోభనాద్రి , భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చ అధ్యక్షుడు శ్రీనివాస్ , నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు ధన్వంతరి , చిట్టి నగరం అమ్మవారి గుడి కోశాధికారి పిల్లా శ్రీను , బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి నాగేశ్వరావు, బీసీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నమ్మి అప్పారావు , కోశాధికారి బుల్లబ్బాయి గారు, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ ఎం సత్యనారాయణమూర్తి, వాల్మీకి బోయ సంఘ నాయకులు సాంబశివరావు, బాయన శేఖర్ బాబు, బి.ఎస్.కె పట్నాయక్, ఎస్.ఎ.ఎస్ డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ వివి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల వారు సమర్థత, సామర్థం పెంచుకుని అగ్రవర్ణాలతో పోటీ పడాలి.

**సావిత్రిభాయి పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే సుజనా....**





**విజయవాడ పశ్చిజనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సంఘ సంస్కర్త, సామాజిక వేత్త సావిత్రీబాయి పూలే 195 వ జయంతి కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి పాల్గొన్నారు.. పూలే జయంతి సందర్భంగా బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానం కార్యక్రమం జరిగింది.. చిట్టినగర్ లోని రాకేష్ పబ్లిక్ స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి పాల్గొన్నారు.. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న పలువురు ఉపాధ్యాయనిలను ఎమ్మెల్యే సత్కరించి ప్రశంసా పత్రాలను అంద చేశారు. పూలే స్ఫూర్తి తో బడుగు, బలహీన వర్గాల వారు విద్య, ఉపాధి రంగాల్లో సాధికారత సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సుజనా చౌదరి పిలుపు ఇచ్చారు.. బడుగు బలహీన వర్గాల మహిళలను పైకి తీసుకు రావడానికి సావిత్రిబాయి పూలే చేసిన ఉద్యమాలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. బడుగు , బలహీన వర్గాల వారంతా తమ సమర్థత, సామర్థం పెంచుకుని.. అగ్రవర్ణాలతో పోటీ పడాలని ఉద్బోధించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ కులాన్ని కాంపౌండ్ వాల్ లో ను, మతాన్ని దేవుడి మందిరంలో, ఉంచి సమాజంలో మానవత్వం లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ చదువుల మీద శ్రద్ధ పెట్టి, ఆర్థిక, సామాజిక అంశాలలోఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి మహిళలకు ఆదర్శంగా నిలిచారన్నారు. విద్యా విధానంలో మార్పులు తెచ్చి, పాఠశాలలను అభివృద్ధి పరచడంలో ఎమ్మెల్యే గానే కాకుండా వ్యక్తిగతంగా కూడా సహకారము అందిస్తానని సుజనా చౌదరి భరోసా ఇచ్చారు.. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి తండ్రి జనార్దనరావు స ద్యోగి, ప్రకాశం బారేజ్ నిర్మాణంలో ఇంజనీర్ గా పని చేసిన శోభనాద్రి ని సుజనా చౌదరి సత్కరించడంతో పాటు ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా శోభనాద్రి తన పాత జ్ఞాపకాలను గుర్తు చేసి సుజనా చౌదరి తండ్రి జనార్ధరావు తో తనకున్న అనుబంధాన్ని ప్రస్తావించారు. సుజనా చౌదరి వంటి వారు పశ్చిమ నియోజకవర్గానికి ఎమ్మెల్యే కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ వీ రావు, ప్రధాన కార్యదర్శి నమ్మి అప్పారావు యాదవ్, రిటైర్డ్ ఇరిగేషన్ ఇంజనీర్ శోభనాద్రి, అవ్వారు శ్రీనివాసరావు , బాయన శేఖర్ బాబు .. తదితరులు పాల్గొన్నారు..

# సావిత్రిబాయి పూలే జీవితం మహిళలందరికీ ఆదర్శం -ఆండ్రాజు శ్రీనివాసరావు.



**కలిదిండి జనవరి 3 (వార్తా ప్రభ)**సావిత్రిబాయి పూలే జీవితం మహిళలందరికీ ఆదర్శమని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు.కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీమతి సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఉపాధ్యాయులు, కూటమి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త, కవయిత్రి అని కొనియాడారు. ఆమె భర్త మహాత్మ జ్యోతిరావు పూలేతో కలిసి 1848లో పూణేలో దేశంలోనే తొలి బాలికల పాఠశాలను స్థాపించి బాలికల విద్యాభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూ మహిళలు, అట్టడుగు వర్గాల విద్యా-సామాజిక హక్కుల కోసం ఆమె తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. మహిళా సాధికారత కోసం, వితంతు పునర్వివాహాలకు మార్గదర్శకురాలిగా సావిత్రిబాయి పూలే నిలిచారని తెలిపారు.కార్యక్రమం అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తిరుమాని గోపాలకృష్ణ, తిరుమల శెట్టి వెంకటేశ్వరరావు, కొకా ఉమామహేశ్వరరావు, పొన్నాల కొండలరావు, దున్నా సత్యనారాయణ, తిరుమల శెట్టి ఈశ్వర పరశు రాముడు, కొపనాతి బంగార్రాజు, పంచాయితీ కార్యదర్శి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవిద్యాంజలి హైస్కూల్ లో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక వించిపేటలో గల శ్రీవిద్యాంజలి హైస్కూల్ నందు సంఘ సంస్కర్త శ్రీమతి సావిత్రి బాయి పూలే జయంతి పురస్కరించుకొని మహిళా టీచర్స్ డే ఘనంగా జరిపినట్లు స్కూల్ డైరెక్టర్ పుప్పాల శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వపాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు శ్రీమతి ఏ రామకోటేశ్వరమ్మ కి ఆత్మీయ సత్కారం ఘనంగా జరిగింది. తదుపరి శ్రీవిద్యాంజలి మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి మాజీ కార్పొరేటర్ శ్రీమతి గాదె ఆదిలక్ష్మి మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే నేటి ఆధునిక మహిళలకు ఆమె ఆదర్శం అని, ఆమె కులమాతాలకు అతీతంగా సమాజంలో క్ష్మ విద్య కోసం ఎంతో పోరాడినట్లు విద్యార్థులకు తెలిపారు.సన్మాన గ్రహీత శ్రీమతి రామకోటేశ్వరమ్మ మాట్లాడుతూ క్ష్మలు చదుకుంటేనే సమాజం తద్వారా దేశం ఉన్నత స్థాయికి చేరుకుంటుందని మాట్లాడుతూ శ్రీమతి సావిత్రి భాయి పూలే సమాజం కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా కులవిచక్షణ, అంటరానితనం రూపుమాపటానికి ఆమె చేసిన సేవలు మనం గుర్తు చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకురాలు శ్రీమతి మార్గరేట్,పుప్పాల అంజలి,సుధీర్ కుమార్, నాగమణి, షాలిని, ఖమర్ జహాన్,ప్రసన్న, జబినా, సువర్ణ, ముంతాజ్, జబినా బేగం,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# క్రిష్ణా నదిలోకి చేప పిల్లలు వదిలిన ఎమ్మెల్యే సుజనా చౌదరి.



**..విజయవాడ పశ్చిజనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భవానీ పురంలోని భవాని ఘాట్ నుంచి పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి రోహింగ్యా చేప పిల్లలను క్రిష్ణా నదిలోకి వదిలారు. మత్స్య శాఖ వారి ఆధ్వర్యంలో దాదాపు 15 లక్షల చేప పిల్లలను నదిలో వదిలే కార్యక్రమాన్ని సుజనా చౌదరి లాంఛనంగా ప్రారంభించారు. చేప పిల్లలను నదిలోకి వదలడం వల్ల మత్స్యకారులకు జీవనో పాధి ప కల్గడంతో పాటు ప్రభుత్వానికి సైతం పరోక్షంగా ఉపయోగకరంగా ఉంటుదని సుజనా చౌదరి పేర్కొన్నారు. జీవ సమతౌల్యానికి సైతం ఇది దోహదపడుతుందని, నిరంతరంగా సంబంధిత శాఖ వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారులు, బిజెపి జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, టీడీపీ నాయకుడు అబ్దుల్ ఖాదర్, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఖిల్లాపై ఆంజనేయ స్వామి దేవాలయాన్ని తక్షణమే తెరవాలి

**- బిజేపీ మైలవరం నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి డిమాండ్**



**ఇబ్రహీంపట్నం, జనవరి 03(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి ఖిల్లాపై మూతపడిన పురాతన ఆంజనేయ స్వామి దేవాలయాన్ని తక్షణమే తెరవాలని బీజేపీ మైలవరం నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాలకోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఖిల్లాపై దూరదర్శన్ కేంద్రం వద్ద గత 15 సంవత్సరాలుగా మూతపడి ఉన్న పురాతన ఆంజనేయ స్వామి దేవాలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఆలయం లోపలికి వెళ్లి శుభ్రం చేసి ఆంజనేయ స్వామి విగ్రహానికి నామం పెట్టారు. ఈ ఆలయాన్ని తెరిపించాలని ఆరు నెలల క్రితం బీజేపీ నాయకులు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. దీనిపై కలెక్టర్ నుంచి తహసీల్దార్ కు ఆదేశాలొచ్చాయి. అయితే నూతులపాటి ఆలయంలోకి ప్రవేశించి సాధ్యమైనంత త్వరగా తెరిపించి స్వామి వారికి నిత్య పూజలు జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొండపల్లి పట్టణ బీజేపీ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి, బొర్రా ప్రవీణ్, మోకా సంజయ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# గోపికా గీతం

(తిరుప్పావై) ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం

పాశురాం - 19



కుత్తు విళక్కెరియ కోట్టుక్కాల్ కట్టిల్ మేల్
మెత్తెన్ర పఞ్చశయనత్తిన్ మేలేరి
కొత్తలర్ పూఙ్గుళల్ నప్పిన్నై కొంగైమేల్
వైత్తుక్కిడన్ద మలర్ మార్వా ! వాయ్ తిరవాయ్
మైత్తడఙ్గణ్ణినాయ్ నీ యున్మణాలనై
ఎత్తనైపోదుమ్ తుయిలెళ ఒట్టాయ్ కాణ్
ఎత్తనై యేలుమ్ పిరివాత్ర గిల్లాయాల్
తత్తువ మన్రుత్తగవేలో రెమ్బావాయ్.॥

వివరణ: పంచశయనం – అమ్మవారి అనురాగం

గొల్లభామలు ఆ దివ్య దంపతుల శయన మందిరంలోకి ప్రవేశించారు. అక్కడ వెలుగుతున్న దీపాలను, వారి ఏకాంతాన్ని చూసి ఇలా ప్రార్థిస్తున్నారు:

1. **శయన మందిర సౌందర్యం:** చుట్టూ మంగళకరమైన కుందుల దీపాలు (కుత్తు విళక్కెరియ) దేదీప్యమానంగా వెలుగుతున్నాయి. ఏనుగు దంతాలతో చేసిన కోళ్ళు కలిగిన మంచంపై (కోట్టుక్కాల్ కట్టిల్), ఐదు గుణాలు (అందం, చల్లదనం, మెత్తదనం, పరిమళం, స్వచ్ఛత) కలిగిన పరుపుపై (పంచశయనం) మీరు శయనించి ఉన్నారు.

2. **కృష్ణుని సంబోధన:** గుత్తులుగా వికసించిన పూల దండలను కేశపాశంలో ధరించిన నప్పిన్నై పిరాట్టి యొక్క వక్షస్థలంపై తలవాల్చి పడుకున్న ఓ స్వామీ! విశాలమైన, పూలవంటి వక్షస్థలం కలిగినవాడా (మలర్ మార్వా)! దయచేసి నోరు తెరిచి మాతో ఒక్క మాటైనా మాట్లాడు.

3. **నీలాదేవికి విన్నపం (నింద):** స్వామి మాట్లాడకపోవడంతో గొల్లభామలు నీలాదేవి వైపు తిరిగి ఇలా అంటున్నారు: ॥కాటుక దిద్దిన విశాలమైన, అందమైన కన్నులు కలిగిన ఓ తల్లీ (మైత్తడఙ్గణ్ణినాయ్)! నీవు నీ భర్తను ఒక్క క్షణం కూడా నిద్రలేవనీయడం లేదు (తుయిలెళ ఒట్టాయ్ కాణ్). ఆయనను మాకు చూపించకుండా నీవే అట్టిపెట్టుకున్నావు.॥

4. **ఎడబాటు సహించలేని ప్రేమ:** ఆ స్వామిని రెప్పపాటు కాలం కూడా విడిచి ఉండలేని (పిరివాత్ర గిల్లాయాల్) నీ ప్రేమ గొప్పదే కావచ్చు. కానీ, భక్తులమైన మాకు ఆయన్ని దూరం చేయడం నీ ఉదార స్వభావానికి (తత్వానికి) తగదు కదా! నీవు అడ్డు తొలగి మాకు స్వామిని అనుగ్రహించు.॥

సందేశం – దివ్య దంపతుల అన్యోన్యత

ఈ పాశురం జీవాత్మ, పరమాత్మల మధ్య ఉండవలసిన అనుబంధాన్ని మరియు అమ్మవారి పురుషకార ప్రాధాన్యతను తెలియజేస్తుంది.

అవినాభావ సంబంధం: నీలాదేవి కృష్ణుని విడిచి ఉండలేకపోవడం, భగవంతుని పట్ల ఉండవలసిన అనంతమైన ప్రేమకు నిదర్శనం.

భక్త వాత్సల్యం: అమ్మవారు భగవంతుని తన ప్రేమతో బంధిస్తుంది. కానీ భక్తులు వచ్చినప్పుడు, ఆమె తన స్వార్థాన్ని (ప్రేమను) పక్కన పెట్టి, భక్తులకు స్వామిని దగ్గర చేయాలి. అదే నిజమైన ‹పురుషకారం›.

పంచశయనం: మన ఐదు ఇంద్రియాలను భగవంతుని సేవలో వినియోగిస్తే, హృదయం పంచశయనంలా మారి భగవంతునికి నివాసయోగ్యమవుతుంది.

**భక్తుల పిలుపు:** ఓ మలర్ మార్వా (కృష్ణా), నప్పిన్న పిరాట్టీ! మా వినతి ఆలకించండి. మీ ఇద్దరి అన్యోన్యతను చూసి ఆనందించడానికే మేము వచ్చాము. స్వామిని మేల్కొల్పి, మీ దివ్య కటాలతో మమ్మల్ని ఆశీర్వదించండి.

// ఆండాళ్ తిరువడిగలే శరణం//

**–రచయిత: వై.ఎస్. యాదవ్,**
**చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

# జాగృతి పథకం పేదలకు ఎంతగానో ఉపయోగం

## –11వ అదనపు జిల్లా జడ్జి సుబ్రహ్మణ్యం..

● నందివాడ తహశీల్దారు కార్యాలయం, మోటూరు గురుకుల పాఠశాల లను సందర్శించిన 11వ అదనపు జిల్లా జడ్జి సుబ్రహ్మణ్యం..





**గుడివాడ,జనవరి 3 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ప్రవేశపెట్టిన జాగృతి అనే పథకం ద్వారా ఉచిత సలహాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయనీ గుడివాడ మండల న్యాయసేవాధికార కమిటీ చైర్మన్, పదకొండవ జిల్లా జడ్జి శ్రీ జి సుబ్రహ్మణ్యం గారు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాసంస్థ వారి ఉత్తర్వులు మేరకు గుడివాడ మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్ మరియు పదకొండవ అదనపు జిల్లా జడ్జి జి. సుబ్రహ్మణ్యం శనివారం సాయంత్రం నందివాడ తహశీల్దార్ కార్యాలయమును సందర్శించడం జరిగినది. ఇందులో భాగముగా రెవెన్యూ సేవలు ప్రజలకు సకాలములో అందుతున్నవో లేవో అని రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మండల రెవెన్యూ అధికారి ఎం జికె కిషోర్, సీనియర్ అసిస్టెంట్ నాగబాబు, జూనియర్ అసిస్టెంట్ శిరీష.. పోలీసు మరియు ఎంఆర్ఓ ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మోటూరు గురుకుల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు.. :** శనివారం గుడివాడ మండల పరిధిలోని మోటూరు గురుకుల పాఠశాలలో మండల లీగల్ సర్వీసెస్ ఆథారిటీ గుడివాడ వారీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న 11వ అదనపు జిల్లా జడ్జి జి. సుబ్రహ్మణ్యం విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ.. బాల కార్మిక చట్టాలపై.. బాల్య వివాహాలపై అలాగే ముఖ్యంగా బాల బాలికలపై లైంగిక వేధింపులకు సంబంధించి పోక్సో చట్టం పై అవగాహన కల్గించారు. అలాగే సినిమ హాల్స్‌లలో మరియు ఇటుకబట్టిల వద్ద పనిచేసే బాల్య కార్మికలకు విముక్తి కల్గించి.. వారీ రక్షణ చట్టాలపై తెలియజేసారు. సమాజంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛగా జీవించాలనీ హక్కు ప్రతి ఒక్కరికి ఉందనీ స్పష్టం చేశారు. ఈ సదస్సులో పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మి,, ట్రైనీ ఎస్సై లోకేశ్వరీ, గుడివాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తుమ్మలచర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు





**గుడివాడ,జనవరి 3 (వార్తాప్రభ) :** స్థానిక మెయిన్ రోడ్డు లోని జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల వద్ద బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దారం నాగరాణి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగరాణి పాల్గొని బీసీ సంఘం నాయకులతో కలిసి సావిత్రిబాయి పూలే విగ్రహానికి నివాళులర్పించి.. తరువాత పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడలో బీ.సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరిస్తానన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని నాగరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మహిళా సభ్యులు డొక్కు లక్ష్మి, బొడ్డు రాణి, బిసి నాయకుడు కర్నాటి రాంబాబు, పొల్లుకొండ సత్యనారాయణ, ఎం.సీతారామయ్య, డి. నాగేశ్వరరావు, పుట్టి వెంకటేశ్వర రావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వలపర్ల వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు గజేంద్ర, బిజెపి గుడివాడ పట్టణ అధ్యక్షుడు కెకె ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో.. :** శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహం దగ్గర ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఎం. దీవెన, సెక్రటరీ, వి. ప్రతిమ, ట్రజరర్ ఎం. కృష్ణకుమారి, వల్లి, రాజేశ్వరి, రోజా, కృష్ణ వేణి తదితరులు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షురాలు దీవెన మాట్లాడుతూ మహిళలను విద్యావంతులుగా చేసేందుకు సమాజ కట్టుబాట్లను కాదనే సాహసాన్ని చేసి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరు పొందిన సావిత్రిబాయి పూలేకు ఆధునిక మహిళలు సదా కృతజ్ఞతలు తెలపాల్సి ఉందన్నారు.

# మెప్మా ఆధ్వర్యంలో శుభోదయ, ప్రణతి ఎస్ఎల్ఎఫ్ మహాజన సభలు..





**గుడివాడ,జనవరి 3 (వార్తాప్రభ) :** స్థానిక 17వ, 18వ వార్డులకు సంబంధించి కాకర్ల వీధిలో శుభోదయ.. ప్రణతి.. వినాయక మహిళ పరస్పర సహాయ సహకార పొదుపు మరియు పరపతి సంఘం లిమిటెడ్, మెప్మా తరఫున మహా జనసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఎంఎం కె ఈ వి బసవేశ్వర రావు, సి ఓ ఎస్కె బి బి జాన్, గుడివాడ మహిళా పట్టణ సమైక్య అధ్యక్షురాలు వి. ప్రతిమ, కార్యదర్శి వి. అంజమ్మ, 17వ, 18వ వార్డుల ఇంచార్జులు అల్లాడ శ్రీనివాసరావు, ఎం కరుణ, ఆర్ పి లు పి సునీత, జి. చాముండేశ్వరి, కె. నాగలక్ష్మి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**19వ వార్డులో.. :** శనివారం ఉదయం ప్రతిభ సమాఖ్య జనరల్ బాడీ మీటింగ్ 19వ వార్డు ఇంచార్జి రత్న బాబు, సి ఎం ఎం బసవేశ్వర రావు గారు, సి ఓ లు బి బి జాన్, రాజేశ్వరి, వల్లి, టి ఎల్ ఎఫ్ ప్రెసిడెంట్ వి. ప్రతిమ, సెక్రటరీ, ఉషారాణి, ట్రజరర్ వి. శాంతి మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ ప్రతిమ మాట్లాడుతూ పట్టణ పేదల జీవన ప్రమాణాల మెరుగుదలే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రతిమ ధన్యవాదాలు తెలియజేశారు.

# ఈ నెల 9నుండి సంక్రాంతి సంబరాలు



**కాకినాడ,జనవరి 3 (వార్తాప్రభ) :** పిఠాపురంలో ఈ నెల 9 నుండి 11వ తేదీ వరకూ సంక్రాంతి సంబరాలు, 9వ తేదీన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన, 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమాలకు వివిధ శాఖలు సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకట్రావు అధికారులను కోరారు. శనివారం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో ఆయన జిల్లా అధికారులతో కో ఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేసి సంక్రాంతి సంబరాలు, డిప్యూటీ సీఎం పర్యటన, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల నిర్వహణకు వివిధ శాఖలు చేపట్టవలసిన ఏర్పాట్లను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురం వేదికగా ఈ నెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకూ సంక్రాంతి సంబరాలను సాంస్కృతిక, పర్యాటక శోభ ఉట్టిపడేలా నిర్వహిస్తామని, ఇందులో 27 కళారూపాలకు చెందిన సుమారు 300 కళాకారులు పాల్గొంటారన్నారు. జడ్పి సిఈఓ, పాడా ప్రోజెక్ట్ డైరక్టర్లు సమన్వయ అధికారులుగా నిర్వహించే వేడుకలకు వివిధ శాఖలు కేటాయించిన ఏర్పాట్లను చేపట్టాలని ఆయన తెలిపారు. కార్యక్రమాలు జరిగే మూడు రోజులు శాంతిభద్రతలు, సమూహాలు, వాహనాల నియంత్రణ, వాహన పార్కింగ్ అంశాలను పోలీస్ శాఖ చేపట్టాలని, అత్యవసర వైద్య సేవలతో మెడికల్ క్యాంపులు, అంబులెన్సును డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లు ఏర్పాటు చేయాలని తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికలు, త్రాగునీరు, పారిశుద్యం అంశాలను పిఠాపురం మున్సిపల్ కమీషనర్, ఎంపిడిఓలు ఏర్పాటు చేయాలని, కల్చరల్ ఈవెంట్స్ నిర్వహణ కాకినాడ ఆర్డిఓ పర్యవేక్షించాలని కోరారు. కళాకారుల రవాణాకు అవసరమైన వాహనాలను డిటిసి, అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా ఏస్ఈ ట్రాన్స్కో సమకూర్చాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, మీడియా కవరేజి ఏర్పాట్లను డిఐపిఆర్ఓ చేపట్టాలని కోరారు. సంబరాల్లో వ్యవసాయ, పట్టు, ఉద్యానవన, మత్స్య, పశుసంవర్ధక, ఐసిడిఏస్ శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని, డిఆర్డిఏ పిడి ఈ స్టాళ్ల ఏర్పాట్లు చూడాలన్నారు. వేడుకలలో గోపూజ, పిల్లలకు భోగిపళ్లు, ఫ్యాన్సీ డ్రస్ పోటీలు, పిండివంటలు, ఎడ్ల బండ్లు, పతంగులు, సంగిడీలు, రంగోలీలు వంటి అంశాలను ఎండోమెంట్స్, ఐసిడిఎస్, పంచాయితీ, మెప్మా, క్రీడలు, వ్యవసాయశాఖల అదికారులు ఏర్పాటు చేయాలన్నారు. భోజన, అల్పాహార ఏర్పాట్లను పౌరసరఫరాల అధికారులు చేపట్టాలని తెలిపారు. టూరిజం శాఖ ద్వారా ప్రత్యేక స్టాళ్ల ఏర్పాటు ఉంటుందన్నారు. డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ నెల 9వ తేదీన జిల్లాలో పర్యటించి సంక్రాంతి సంబరాల్లో పాల్గొంటారని, ఉదయం పిఠాపురంలో సభావేదిక వద్ద, మధ్యాహ్నం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలోను వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహిస్తారని డిఆర్ఓ తెలియజేశారు. డిప్యూటీ సీఎం పర్యటనకు హెలిపాడ్లు, భద్రత ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని ఆయన అధికారులను కోరారు. అలాగే ఈ నెల 26వ తేదీన కాకినాడ పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్లో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడులను జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వహించేందుకు వివిధ శాఖల ద్వారా ఏర్పాట్లు చేపట్టాలని డిఆర్ఓ వెంకట్రావు అధికారులను కోరారు. సాంప్రదాయ పోలీస్ కవాతు, జెండా వందనం, ముఖ్య అతిధి ప్రసంగం, శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన, ఉత్తమ సేవలకు అభినందన, స్టాళ్ల ప్రదర్శన తదితర అంశాలను ఆయా శాఖలు పటిష్టంగా చేపట్టాలని వేం వెంకటరావు కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి ఎస్ శ్రీనివాస్, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, కాకినాడ ఆర్డిఓ ఎస్ మల్లిబాబు, ఎస్బి డిఎస్పి కెవి సత్యన్నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎంపీడీవో సిహెచ్ చిన్న రాట్నాలు



**విస్సన్నపేట,జనవరి 3 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో దేశ విదేశాల నుండి సంక్రాంతికి జన్మభూమి పై అడుగుపెట్టే డాక్టర్లు ఇంజనీర్లు పారిశ్రామికవేత్తలు లెక్చరర్లు పలు ప్రాంతాల నుంచి వచ్చే గెజిటెడ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు భారీ స్వాగతం పలికే విధంగా స్వచ్ఛ సంక్రాంతి పండుగను చేసుకునేందుకు ఎంపీడీవో సిహెచ్ చిన్న రాట్నాలు శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శివ కుమార్, ఈవో హరికృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ హెచ్ జీ సభ్యులకు సూక్ష్మ రుణాలు



**నందిగామ,జనవరి 3 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం గురించి నందిగామ మున్సిపాలి టీలో ఆర్పీలకు అవగాహన కార్యక్రమం జరిగింది .ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ లోవరాజు మాట్లాడుతూ ఎస్ హెచ్ జీ సభ్యులకు ఆర్థిక పరమైన సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది అని తెలిపారు. అంతేకాకుండా సబ్సిడీ తో కూడిన సూక్ష్మ రుణాలు మంజూరు చేయడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మెప్మ పిడి మురళీకృష్ణ ప్రసాద్, జిల్లా ఆర్టికల్చర్ అధికారి పి బాలాజీ కుమార్, మెప్మా సి ఎం ఎం లు,సి ఓ లు, ఆర్ పి లు సిబంది పాల్గొన్నారు.

# మహిళల సకల హక్కుల పోరాటం చేయటం సామాజిక బాధ్యత

● భారతీయ సంఘ సంస్కర్త తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే



**విస్సన్నపేట,జనవరి 3 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో రెడ్డిగూడెం రోడ్డులో సచివాలయం( 4) దగ్గర నెలకొని ఉన్న సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో భాగంగా బహుజన దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో జ్యోతి రావు సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. భారతీయ సంఘసంస్కర్త ఉపాధ్యాయిని రచయిత్రి నిమ్మన వర్గాల అభ్యున్నతి కొరకు సుదీర్ఘకాలం కృషి చేసిన జ్యోతిరావు పూలే సతీమణి కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి ఆధునిక విద్య ద్వారానే క్ష్మ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందని వారు తెలియజేశారు. నూతన వ్యవస్థ కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేసిన ఆమె సమాజంలోని కులతత్వం పురుషాధిక్య ధోరణిలు కలిగిన చాలా మంది పండిత మేధావులు అందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే గా మాత్రమే తెలుసు అని కానీ ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా చరిత్ర పుటలలో సువర్ణాక్షరాలతో లిఖించ పడినట్లు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్ష కార్యదర్శులు ఎం శ్రీనివాసరావు, కొండా రాజ్ కుమార్, ఎంపీపీ గద్దల మల్లయ్య, గొర్రె లాజర్, పి లక్ష్మయ్య, జయరాజు ధనరాజు, రామారావు కిరణ్ శివ సత్యనారాయణ, నాగరాజు జ్ఞానరత్నం మల్లయ్య స్వామి మహేశ్వరరావు సూరి రాజు, బాబు రాజేంద్రప్రసాద్ వెంకటస్వామి పవన్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విజయ గౌరీ జన్మదినోత్సవం



**నంద్యాల, జనవరి 3 (వార్తాప్రభ) :** నంద్యాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విజయ గౌరీ పుట్టినరోజు వేడుకలు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. పలువురు టిడిపి నాయకులు విజయ గౌరీ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయం -కాగిత



**కృత్తివెన్ను,జనవరి 3 (వార్తాప్రభ) :** గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా శనివారం బంటుమిల్లి మండలం చోరంపూడి పంచాయతీ వడ్లగరువు గ్రామంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎ మ్ జి ఎ న్ ఆర్ ఇ జి ఎ స్ ద్వారా రూ..75.00 లక్షల వ్యయంతో వడ్లగరువు నందు అంగన్వాడి సెంటర్ నుండి వడ్లగరువు పోవు రోడ్డుకు బి టీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, పల్లె పండుగ ద్వారా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామని అన్నారు ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భక్తులను ఆకట్టుకున్న భక్తి సంగీత గీతాలపన

● గాయకులు రాజబాబు మరియు వారి బృందాన్ని సత్కరించిన దేవస్థాన అధికారులు.





**పిఠాపురం,జనవరి 3 (వార్తాప్రభ) :** తిరుమల,తిరుపతి దేవస్థానం హిందూధర్మ ప్రచార పరిషత్ తూర్పుగోదావరి జిల్లా, రాజమహేం ద్రవరం శాఖవారు కాకినాడ జిల్లా,పెద్దాపురం మండలం, పిఠాపురం శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆ దేవస్థాన ఇనస్పెక్టర్ తోట సాయి గణేష్ మరియు ప్రోగ్రామ్ సహాయకులు ఓరుగంటి నృసింహయోగి ల పర్యవేక్షణలో ఆకాశవాణి గాయకులు,వ్యాఖ్యాత యైన కరక రాజుబాబు బృందంచే నిర్వహించబడిన భక్తి సంగీత గీతాలాపన కార్యక్రమం అన్నమాచార్య సంకీర్తనతో ఆద్యంతం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం దేవస్థాన సిబ్బంది గాయకులు రాజుబాబును,వాయిద్య సహకారాన్నందించిన కిబోర్డ్ ప్లేయర్ కర్రి వీర వెంకట సత్యనారాయణ ను,తబలా ప్లేయర్ ఏడుకొండలు ను అభినందిస్తూ,తీర్థ ప్రసాదాలనందించి సత్కరించారు.

# శ్వాసకోశ వ్యాధులను నిర్లక్ష్యం చేయరాదు - డాక్టర్ శివప్రసాద రెడ్డి




**విజయవాడ, జనవరి 3 (వార్తాప్రభ) :** శ్వాసకోశ వ్యాధులను నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరం. ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స తీసుకోవడం ఎంతో అవసరం, ప్రతి ఒక్కరూ శ్వాసకోశ వ్యాధులపై సరైన అవగాహన కలిగి ఉంటే వాటిని తేలికగా నివారించవచ్చు:: అని ప్రముఖ శ్వాసకోశ వ్యాధుల వైద్య నిపుణులు డా॥ఎస్.వి. శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్ హెమ్లో డా॥సమరం అధ్యక్షతన శనివారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆయన :: శ్వాసకోశ వ్యాధులు :: అంశంపై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ శరీరానికి ప్రాణవాయువుని అందించే శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండటం అత్యంత కీలకం అన్నారు. నేడు వాయుకాలుష్యం, జీవనశైలి మార్పులు, అంటువ్యాధులు ప్రబలడంతో శ్వాసకోశ వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని అన్నారు. జలుబు, ఫ్లూ, ఆస్తమా, బ్రోంకైటిస్. న్యుమోనియా, క్రానిక్ అబ్జెక్టివ్ పల్మనరీ డిసీజ్, ట్యూబర్క్యులోసిస్, లంగ్ కేన్సర్ సాధారణంగా కలిగే శ్వాసకోశ వ్యాధులు అన్నారు. గాలి కాలుష్యం, పొగ త్రాగడం, వైరల్, బాక్టీరియా ఇన్ఫెక్షన్లు, దుమ్ము, రసాయనాలు, పరిశ్రమల కాలుష్యం అలర్జీలు, రోగ నిరోధక శక్తి తక్కువుగా ఉండటం, దీర్ఘకాలిక వ్యాధులు, వయోభారం ఇందుకు ముఖ్య కారణాలు అన్నారు. శ్వాసకోశ వ్యాధులు కలిగినప్పుడు విడవకుండా దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతిలో బిగుతు లేదా నొప్పి, పిల్లికూత, జ్వరం, కఫం ఎక్కువుగా రావడం, అలసట, బలహీనత, కొన్ని సందర్భాలలో రక్తంతో కూడిన కఫం పడటం ఉంటుందన్నారు. ఛాతీ ఎక్సరే, ఛాతీ సిటి స్కాన్, స్పుటమ్ పరీక్ష, రక్తపరీక్షలు, ఆక్సిజన్ స్థాయి పరీక్ష, బ్రోంభోస్కాపితో శ్వాసకోశ వ్యాధులను నిర్ధారించవచ్చన్నారు. శ్వాసకోశ వ్యాధుల చికిత్సలు పలు రకాలన్నారు. వ్యాధి కారణాన్ని బట్టి మందులు వాడటం, నెబ్యులైజేషన్, ఆక్సిజన్ థెరపీ, ఇనేలర్స్, ట్యుబర్క్యులోసిస్కు పూర్తి కాలం ముందుల కోర్సు, అవసరమైతే ఆసుపత్రి చికిత్స, జీవనశైలి మార్పులు, పునరావాస చికిత్స శ్వాసకోశ వ్యాధుల అదుపుకు తోడ్పడతాయన్నారు. శ్వాసకోశ వ్యాధులు రాకుండా నివారించాలంటే పొగ త్రాగడం మానేయడం, కాలుష్యం ఎక్కువుగా ఉన్నచోట మాస్క్ తప్పనిసరిగా వాడటం, టీకాలు వేసుకోవడం, పరిశుభ్రమైన వాతావరణంలో నివసించడం, సమతుల ఆహారం తీసుకోవడం, రోజూ వ్యాయామం చేయడం, లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించడం ఎంతో అవసరం అన్నారు. సదస్సులో పాల్గొన్న అనేకమంది పలు ప్రశ్నలడిగి సందేహ నివృత్తి చేసుకున్నారు.

# పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి

- ఎముకలు ధృడంగా ఉండేందుకు నిపుణుల సలహాలు తీసుకోవాలి.
- లీ హెల్త్ డోమైన్,లీ ఫార్మా లిమిటెడ్ అద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.
- నాణ్యమైన ఆహారంతోనే ఆరోగ్యం
- లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి.





**విశాఖపట్నం/అగనంపూడి,జనవరి 3 (వార్తాప్రభ) :** ఆరోగ్య విషయంలో ప్రజలు శ్రద్ధతీసుకోవాలని,ప్రతి ఒక్కరు పోషక నిపుణుల సలహాలతో ఆహారం తీసుకుంటే శరీరంతో పాటు ఎముకలు ఎంతో ధృడంగా ఉంటాయని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి పేర్కొన్నారు. లీ హెల్త్ డొమైన్ మరియు లీ ఫార్మా లిమిటెడ్ ఎస్.ఎస్. కెనడీ స్కూల్ సహకారంతో జిల్లాలోని అగనంపూడిలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. ఈ శిబిరంలో సమగ్ర ఆరోగ్య పరీక్షలు మరియు సంప్రదింపులు అందించబడ్డాయి. అందులో ప్రధానంగా అంత్రోపోమెట్రిక్ కొలతలు ,ఎత్తు, బరువు మొదలైనవి. హ్యాండ్‌గ్రిప్ (స్టెంత్ టెస్టింగ్ చేతి పట్టు బలాన్ని పరీక్షించడం. బాడీ కంపోజిషన్ అనాలిసిస్ శరీర నిర్మాణ విశ్లేషణ, బోన్ మినరల్ డెన్సిటీ టెస్టింగ్,ఎముకల ఖనిజ సాంద్రత పరీక్ష నిర్వహించారు. పోషకాహార నిపుణుల ప్రజలకు పలు సలహాలు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమం సందర్భంగా, వైద్య నిపుణులు మరియు పోషకాహార నిపుణులు నివేదికలను పరిశీలించి, పాల్గొన్న వారికి ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడంలో సహాయపడటానికి వ్యక్తిగత వైద్య సలహాలను మరియు పోషకాహార మార్గదర్శకాలను అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు మరియు ఆరోగ్య సంరక్షణ నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లీఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా ఆహారపు అలవాట్లు మార్పు సూచించారు. ఈ కార్యక్రమంలో సరోజిని జయలక్ష్మి,క్యాంప్ కోఆర్డినేటర్లు డాక్టర్ రాధిక,మాధురి పోషకాహార నిపుణురాలు భాగ్యలత, జి ఎన్ ఎం. లీ ఫార్మాకు చెందిన అంకితభావం కలిగిన బృందం మరియు ఎస్ ఎస్ కెనడీ స్కూల్ చైర్మన్ చంద్ర మోళి , పి . నాయుడు, పి. మల్లికార్జున్, ప్రకాష్ స్కూల్ టీమ్ పాల్గొన్నారు.

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ... మహిళా లోకానికి ఆదర్శప్రాయం




**పెడన,జనవరి 3 (వార్తాప్రభ) :** భారతీయ సంఘ సంస్కర్త ఉపాధ్యాయిని, రచయిత్రి. నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య సావిత్రి బాయి పూలే 195 వ జయంతి వేడుకలు మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్వర్యంలో స్థానిక బస్టాండు సెంటర్ లో గల విశ్వభారతి హైస్కూల్ లో ఘనముగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భముగా మహిళా ఉపాధ్యాయుని మట్టా లావణ్య ను ఘనముగా సత్కరించారు.సంక్రాంతి పండుగ సెలవులలో మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ ట్రైనర్ కె ఉష చే నిర్వహించబోయే ఉచిత శిక్షణా తరగతులను గురించిన వివరములు తెలియచేశారు. మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ పెడన శాఖ ఛైర్మన్ ఎ వి జి ఎస్ ఆర్ ప్రసాద్ (గౌరీ) మాట్లాడుతూ::ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు:: అని గుర్తించిన పూలే మొదటిగా తన భార్యకు చదువు చెప్పి ఆమె చేత మొదటి బాలికా పాఠశాలను ఏర్పాటు చేయడం మహిళా అభ్యుదయానికి సావిత్రి బాయి పూలే పునాదులు వేయడం జరిగినది అన్నారు. మహిళలు ఇంటి నుండి బయటకు వెళ్ళడం సంఘ కార్యక్రమములలో వ్యతిరేకించే నాటి సమాజములో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని మహిళా విద్య కు సావిత్రి బాయి పూలే పాటుపడ్డారు అన్నారు. మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ పెడన శాఖ అధ్యక్షులు పేరిశెట్టి నాగరవి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి సావిత్రి బాయి పూలే అన్నారు. ప్రధాన కార్యదర్శి కాగిత శంకర సాంబశివరావు మాట్లాడుతూ మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా విశ్వసించి భర్త సహకారముతో అలుపెరుగని పోరాటం చేసినది అన్నారు. తొలుతగా సావిత్రి బాయి పూలే చిత్రపటం పూల మాల వేసి నివాళి అర్పించిన మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ సభ్యులు ప్రముఖ మహిళా ఉపాధ్యాయుని మట్టా లావణ్య ను ఘనముగా శాలువ తో సత్కరించి,జ్ఞాపికను అందచేశారు. అనంతరం మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ పెడన శాఖ అధ్యక్షులు పేరిశెట్టి నాగరవి సంక్రాంతి సెలవుల సందర్భముగా చేపట్టే ఉచిత యోగా శిక్షణా తరగతులు వివరములు వెల్లడించారు.సంక్రాంతి సెలవల్లో ప్రతి రోజు ఉదయం 7గంటలకు ఉచిత యోగా శిక్షణా తరగతులు నిర్వహిస్తామని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమములో పాల్గొనవచ్చునని అన్నారు. ఉచిత యోగా శిక్షణా తరగతులు లో శిక్షణ పొందాలనుకునే విద్యార్థులు విశ్వభారతి హైస్కూల్ లో నేరుగా మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ చైర్మన్ ఎ వి జి ఎస్ ఆర్ ప్రసాద్(గౌరీ) గారినీ సంప్రదించి లేదా 8977625076, 9985196911 9866613913 లలో సంప్రదించి తమ పేర్లను ముందుగా నమోదుచేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమములో మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ చైర్మన్ ఏ వి జి ఎస్ ఆర్ ప్రసాద్ (గౌరీ) గౌరవ డైరెక్టర్ మట్టా రాధా కృష్ణ మూర్తి,అధ్యక్షులు పేరిశెట్టి నాగరవి ప్రధాన కార్యదర్శి కాగిత శంకర సాంబశివరావు కోశాధికారి కొట్టు కోటేశ్వర రావు తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల విద్యాకోసం పాటుపడిన సంఘ సంస్కర్త సావిత్రీ బాయి పూలే-ఎస్.లిల్లెమ్మ

- రెడ్డిగూడెంలోని ఎం.పి.యూ.పి స్కూల్ లో సావిత్రీ బాయి పూలే జన్మదిన వేడుకలు





**రెడ్డిగూడెం,జనవరి 3 (వార్తాప్రభ) :** మహిళలు కూడా విద్యనభ్యసించాలని పాటుపడిన సంఘ సంస్కర్త సావిత్రీ బాయి పూలే అని విశ్వజ్యోతి స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మరియు రిటైర్ తెలుగు టీచర్, లయన్స్ క్లబ్ మెంబర్ ఎస్.లిలెమ్మ వెల్లడించారు.ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెం మండలం,రెడ్డిగూడెం గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి రిటైర్డ్ తెలుగు టీచర్ లిల్లెమ్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు.అనంతరం లిల్లెమ్మ మాట్లాడుతూ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా పని చేసి క్ష్మలో స్ఫూర్తిని నింపిన మహనీయురాలు అని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య అని తెలిపారు.ఈమె కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ-స్వరూపిణి అని అన్నారు.స్త్రీల అభ్యున్నతి కోసం ఎన్నో కష్టాలు పడి అప్పటి బిటీష్ వాళ్ల ఆంక్షలను ఎదుర్కొని మహిళల విద్యకు వేలపాఠశాలలు స్థాపించిన ధీరవనిత అని కొనియాడారు.మహిళ సాధికారికత కోసం రచయిత్రిగా మారి ఎన్నో పుస్తకాలను వ్రాశారని,విద్య అనేది సామాజిక ఆయుధం, బహుజనుల, క్ష్మ వివక్షత, వితంతు వులకు విముక్తి ఇలా ఎన్నో ఉధ్యమాలు చేస్తూ తన జీవితాన్ని త్యాగం చేసిందన్నారు.నేటి విద్యార్థినులు సావిత్రి బాయి పూలేను ఆదర్శం గా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయినులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## నూజివీడు ప్రాంతీయ రవాణా యూనిట్ కార్యాలయంలో

# 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు





**నూజివీడు,జనవరి 3 (వార్తాప్రభ) :** నూజివీడు ప్రాంతీయ రవాణా యూనిట్ కార్యాలయంలో 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా శిక్షణతో భద్రత - సాంకేతికత ద్వారా పరివర్తన :: అనే స్లోగన్ తో అవగాహన కార్యక్రమం నూజివీడు ఆర్టీసీ డిపోలో నిర్వహించారు. నూజివీడు ప్రాంతీయ రవాణా యూనిట్ కార్యాలయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ సుధా మాధురి పాల్గొన్నారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రోడ్డు భద్రత మాస ఉత్సవం గురించి రోడ్డు ప్రమాదాలు జరిగే వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరు మద్యం సేవించరాదని, ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని, రోడ్డు పక్కన ఉండే సైన్ బోర్డులను గమనించాలని,ప్రతి ఒక్కరికి రవాణా శాఖ యొక్క నియమ నిబంధనలను తెలిసి ఉండాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలని, డ్రైవర్ తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు అత్యవసర నెంబర్లకు కాల్ చేయడం గాని ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ద్వారా వారికి సేవలు అందించడం గాని నిబద్ధతో పనిచేయాలన్నారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే మన ఒక్క కుటుంబం కాకుండా అందులో ప్రయాణించే ప్రతి ఒక్కరి కుటుంబం ఇబ్బంది పడే అవకాశం ఉన్నది కాబట్టి ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డిపో డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది, సూపర్వైజార్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా ఉపాధ్యాయులు విద్యా రంగానికి వెలుగు దివ్వెలు

## -డాక్టర్ డి. శ్రీను, రాష్ట్ర అధ్యక్షులు డెమొక్రటిక్ పిఆర్టియు. ఏపీ



**విజయవాడ,జనవరి 3 (వార్తాప్రభ) :** విద్యారంగానికి మహిళా ఉపాధ్యాయులు. వెలుగు దివ్వెలని సహనము ఆప్యాయతతో మాతృత్వాన్ని పంచి. విద్యా బోధన చేయడంలో మహిళ ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని డెమోక్రటిక్ పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు డా. శ్రీను అన్నారు. డెమొక్రటిక్ పి ఆర్ టి యు నందిగామ మండల శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు. ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి శ్రీను మాట్లాడుతూ. భారతదేశపు తొలి ఉపాధ్యాయు రా లు సావిత్రిబాయి పూలే మహిళ లోకానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. విశిష్ట అతిధి గా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి ఎం పద్మ మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయుల ను ప్రోత్సహిస్తూ డి పిఆర్టి యు ఉపాధ్యాయ సంఘం వారు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ లక్ష్మి మాట్లాడుతూ జిల్లా పరిషత్ హై స్కూల్ నందిగామలో 26 మంది మహిళా ఉపాధ్యాయుల కు సావిత్రిబాయి పూలే అవార్డులు ఇచ్చి సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో. డెమొక్రటిక్ పి ఆర్ టి యు నాయకులు డాక్టర్ పి నాగరాజు. అర్చన శ్రీనివాస్. సిహెచ్ కృపావతి. ఎం లక్ష్మీకాంతం. నందిగామ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు. దారెల్లి రమేష్. యడం శ్రీనివాస్. రాష్ట్ర కౌన్సిలర్. ఈ రవి. స్టాఫ్ సెక్రటరీ ఈ కొండ. శ్రీధర్. తదితరులు పాల్గొన్నారు.

# మల్లవోలు లో గణపతి స్వామి వార్షికోత్సవం



**పెడన,జనవరి 3 (వార్తాప్రభ) :** గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో వేంచేసి ప్రతిష్టాపన చేసిన శ్రీ అభినవ గణపతి స్వామి 14వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం భక్తి భావంతో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించిన భారీ అన్న సమారాధనలో వేలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయడంతో కార్యక్రమం ఎంతో వైభవంగా సాగింది. స్థానిక ప్రజలు గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీ విఘ్నేశ్వరుడి అనుగ్రహం అందరి మీద కురవాలని కోరుకున్నారు. గ్రామ ప్రజల ఐక్యంతో నిర్వాహక కమిటీ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా సేవా భావాన్ని ప్రతిబింబించే విధంగా జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

# పేద ప్రజలకు ఆపన్నహస్తం సీఎం సహాయనిధి

- 38 లబ్ధిదారులకు 19.26రూ. చెక్కులను పంపిణీ చేసిన విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,జనవరి 3 (వార్తాప్రభ) :** 38 మందికి రూ.19.26 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్, శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య శనివారం తన కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు ఆపన్నహస్తంగా సీఎం సహాయనిధి నిలుస్తోందని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనలో పేదవారికీ కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని సౌమ్య పేర్కొన్నారు.తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఒక పెద్ద భరోసాగా మారిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు నీటి సంఘం అధ్యక్షులు, వివిధ దాల రాష్ట్ర డైరెక్టర్లు,కూటమి నేతలు,పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పైడమ్మ అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన





**పెడన,జనవరి 3 (వార్తాప్రభ) :** గ్రామదేవత శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మ త్సవాల అనంతరం జరిగే నెల సంబరం అంగరంగ వైభవంగా చేసి భారీ అన్న సమారాధన నిర్వహించామని ఆలయ కార్యనిర్వాహణ అధికారి గోవాడ వెంకట కృష్ణారావు వంశపారంపర్య ధర్మకర్త దాసు వాయునందన రావు, ఆసాది దాసు లీల తెలిపారు. ఈ మేరకు ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ హాజరై అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఆలయ మర్యాదలతో స్థానిక ఎమ్మెల్యేకు ఆలయ కార్య నిర్వహణ అధికారి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేకు వస్త్రులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత మాట్లాడుతూ గత నెల డిసెంబర్ లో గ్రామ దేవత శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మ త్సవాలు 11 రోజులు అంగరంగ వైభవంగా నిర్వహించామని అనంతరం జరిగే నెల సంబరానికి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి కుంభం సమర్పించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించామన్నారు. ఈ అన్న ప్రసాద కార్యక్రమంలో సుమారు 12 వేల మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లు తెలిపారు. పట్టణ హిందూ బంధువుల ఐక్యవేదిక సభ్యులు అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, భక్తులు తదితరులు ఉన్నారు.

# 40 వసంతాల కాకతీయ అపోలో విద్యాసంస్థలు

- కృషితో నాస్తి దుర్భిక్షం అన్న నానుడికి నిలువెత్తు రూపం విద్యాసంస్థల రూప శిల్పి కాపా రవీంద్రనాథ్






**నందిగామ,జనవరి 3 (వార్తాప్రభ) :** నందిగామ ప్రాంతంలో కాకతీయ విద్యాసంస్థలు అంటే తెలియని వారు ఉండరు. 40 సంవత్సరాల క్రితం చిరు దీపంగా వెలుగొందిన కాకతీయ విద్య సంస్థ నేడు ఇంటర్నేషనల్ సిలబస్ బోధించే స్థాయికి ఎదిగింది. ప్రపంచంలో ఏ మూల చూసినా ఎక్కడో ఒక చోట కాకతీయ విద్యార్థులు ఉన్నారనేది కాదనలేని నిజం. కృషితో నాస్తి దుర్భిక్షం అన్న నానుడికి నిలువెత్తు రూపం విద్యాసంస్థల రూప శిల్పి కాపా రవీంద్రనాథ్. కాకతీయ కాన్వెంట్ కాస్త కాకతీయ అపోలో విద్యాసంస్థలుగా రూపొందటంలో కాపా వారి కుటుంబం చేసిన కృషి అనిర్వచనీయం.ఈ ప్రాంతంలో విద్యా కుసుమాలను అందించిన ఘనత కాకతీయ అపోలో విద్యాసంస్థలది. నేటి ప్రభుత్వ ప్రతినిధి అయిన ప్రభుత్వ విప్,శాసనసభ్యులు తంగిరాల సౌమ్య మొదలు ఎందరెందరో ఆణిముత్యాలను అందించిన ఘనత కాకతీయ అపోలో విద్యాసంస్థలది. కాకతీయ అపోలో విద్యాసంస్థలు ప్రారంభించి 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం విద్యాసంస్థల విద్యార్థులు చేపట్టిన ర్యాలీని మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి జండా ఊపి ప్రారంభించారు. ::అందరూ చదవాలి అందరూ ఎదగాలి, కష్టపడి చదువు ఇష్టపడి చదువు, అక్షర దీపం వెలిగించు అజ్ఞానాన్ని తొలగించు:: కాకతీయ విద్యార్థుల నినాదాలతో పట్టణ వీధులు మారుమోగాయి. ఈ సందర్భంగా కాకతీయ అపోలో విద్యార్థులు చేపట్టిన మాక్ డ్రిల్ మరియు కోలాటం పట్టణ ప్రజలను అలరించింది. ఈ 40 వసంతాల కాకతీయ అపోలో విద్యాసంస్థల ర్యాలీలో సంస్థల అధినేత కాపు రవీంద్ర, భారతి స్కూల్ ప్రిన్సిపాల్ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# 28తేదీ లోగా ఐటిఐ విద్యార్హతకు దరఖాస్తు చేసుకోవాలి..

## -ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్, జిల్లా కన్వీనర్ మంజులా దేవి

**గుడివాడ,జనవరి 3 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లాలో 2026వ సంవత్సరంలో జరగనున్న ఐటిఐ పరీక్షలు రాసేందుకు వివిధ ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తూ ఐటిఐ విద్యార్హత పొందేందుకు అర్హత, అనుభవం గల వారిని నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్, జిల్లా కన్వీనర్ ఓ మంజులా దేవి తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా 21 సంవత్సరాలు పూర్తిచేసి ఉండాలన్నారు. సంబంధిత ట్రేడ్ కు సంబంధించి ప్రభుత్వ రంగం సంస్థల్లో కనీసం 3 సంవత్సరాల అనుభవం ఉండాలన్నారు. లేదా ఎం ఎస్ ఎం ఈ గుర్తింపు కలిగి ఉండాలన్నారు. కనీస అర్హతగా 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. పూర్తి సమాచారం కోసం స్థానిక ప్రభుత్వ ఐటిఐ ను సంప్రదించాలనీ కోరారు. దరఖాస్తు చేసేందుకు జనవరి 28, చివరి తేదీగా నిర్ణయించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

**ఇబ్రహీంపట్నం, జనవరి 03 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని మూలపాడు గ్రామంలో శనివారం డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ), తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య పాల్గొని మెడికల్ క్యాంపును ప్రారంభించారు. అందిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించారు. డాక్టర్లతో మాట్లాడి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. స్వయంగా పరీక్షలు చేయించుకుని సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలుష్య బాధిత గ్రామాలకు స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సూచనతో



డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ వారు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రజలు ఈ ఉచిత మెడికల్ క్యాంపు లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్ముందు ప్రజలకు ఉపయోగకరమైన మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని వీటీపీఎస్ అధికారులను కోరారు. వీటిపిఎస్ అధికారులు జంపాల ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ), మూలపాడు గ్రామ టిడిపి నాయకులు గరికపాటి శ్రీనివాసరావు, గరికపాటి శివ, కాకి నాగరాజు, నాగేశ్వరావు, ఇబ్రహీంపట్నం ఎంపీడీవో శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా పై అనుచిత వ్యాఖ్యలు



**హనుమాన్ జంక్షన్, జనవరి 3(వార్తాప్రభ)** సినీ నటి మాధవిలత షిరిడి సాయిబాబా పై తీవ్రమైన పదజాలాలతో అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని షిరిడి సాయిబాబా సేవాసమితి అధ్యక్షులు వీరవల్లి బాబా ఆలయ కమిటీ సభ్యులు కోడేబోయినబాబి ఓ ప్రకటనలోత్రీవరంగా ఖండించారు. బాబాని దెయ్యముగా ఓ ఆఫ్ఘనిస్తాన్ ముస్లిం గా ఇక త్రీవరమైన పదజాలాలతో బాబావారి పై వ్యాఖ్యలు చేసి మాధవీలత అందుకే వారణాసిలో బాబా విగ్రహాలు తొలగించారని, ఇష్టానుసారంగా మాట్లాడడం సరైనది కాదని బాబి ఒక ప్రకటన ద్వారా ఖండించారు. దేశంలోనే గాక ప్రపంచవ్యాప్తంగా ప్రతి గ్రామంలో బాబా వారి ఆలయాలను నిర్మించి భక్తులు పూజలునిర్వహించి ఆరాధించడం జరుగుతుందని మాధవీలత చేసిన వ్యాఖ్యల పై వెంటనే క్షమాపణ చెప్పి బాబా భక్తులు మనోభావాలను కాపాడాలని బాబి తెలియజేశారు.

## రైతులకు పాస్ పుస్తకాలు అందజేసిన.... ఎమ్మెల్యే బోడె ప్రసాద్



**కంకిపాడు / పెనమలూరు, జనవరి 3 (వార్త ప్రభ ప్రతినిధి)** రాజముద్ర చిహ్నంతో రైతుకు పట్టాదారుపాసుపుస్తకం ఇవ్వడం రైతుహక్కుకు చట్టభద్రత కల్పించడమే నని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలం కొనతనపాడు , చలివెంద్రపాలెం గ్రామాలలో తహశీల్దార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతుకు పట్టా పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మరియు ఆర్డీఓ హెలా షారోను పాల్గొని ప్రభుత్వం రాజముద్ర చిహ్నంతో ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ, రైతు తన భూమికి సంబంధించిన పాసుపుస్తకం పైన గత ప్రభుత్వంలో జగన్మోహన్రెడ్డి ఫోటో ఉండేలా నిర్ణయం రైతు హక్కును ఉల్లంఘించి ఇబ్బంది పెట్టారని,సర్వే రాళ్లపై జగన్ ఫోటోలు ప్రభుత్వ భవనాలు,నిర్మాణాలపై వైసీపీ రంగులు వేయడం వంటి ప్రజావ్యతిరేక విధానాలు చేసి ప్రజల ఆగ్రహానికి గురయ్యారని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజల హక్కులు కాపాడుతూ, సంక్షేమాన్ని, అభివృద్ధి అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు,అధికారులు,తదితరలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన శాసనసభ్యులు బోడె ప్రసాద్



**పెనమలూరు, జనవరి 3 (వార్తా ప్రభ, ప్రతినిధి)** పేదవారికి,ఆర్థికంగా తోడ్పాటు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపకరిస్తుందని చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. పెనమలూరు నియోజకవర్గం, పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 73 మందికి షుమారు 34లక్షల98వేల 658 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పేద బడుగు వర్గాల ప్రజలు,హస్పిటల్ వెళ్లి నగదు చెల్లించిన పేదవారికి అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం చేయడం ద్వారా ఆయా వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు అన్నారు. గడచిన 18 నెల కాలం లో 1249 మందికి 11 కోట్ల 33లక్షలు రూపాయల మేర పేదవారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం చేయడం సంతోషంగా భావిసున్నాననీ, ముఖ్యమంత్రి చంద్రబాబు కి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారుఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మారుతి ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో వి ఐ పి షోరూం ప్రారంభం

**హనుమాన్ జంక్షన్, జనవరి 03(వార్తాప్రభ)** వ్యాపార కూడలి అయిన హనుమాన్ జంక్షన్ లో రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న వ్యాపారాలు ప్రజలకు మరింత చేరువ అవుతున్నాయని ప్రముఖ డాక్టర్ దుట్టా రామచంద్రరావు అన్నారు. శనివారం ఉదయం హనుమాన్ జంక్షన్ విజయవాడ రోడ్ లో మారుతి ఎలక్ట్రానిక్స్ మొబైల్స్ పర్నిచర్ వారిచే ఏర్పాటు చేసి వి.ఐ.పి, షోరూమ్ ను డాక్టర్ దుట్టా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి వ్యాపారం చేస్తూ కస్టమర్స్ మన్ననలు పొందిన మత్తి రాంబాబు, కట్టా నాని వ్యాపారంలో మరింత అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్ పి టి సి సుంకర సుభాష్ చంద్రబోస్ క్యాష్ కౌంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన గన్నవరం నియోజకవర్గ సమన్వయ కర్త చలమలశెట్టి రమేష్ బాబు,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు ,అంధ్ర ప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ గరికపాటి శివ శంకర్,బిషప్ జోసఫ్ రాబర్ట్ ,జెడ్ పి టి సి మాజీ సభ్యులు వేగిరెడ్డి పాపారావు,స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, బాపులపాడు ఉప సర్పంచ్ దుట్టాశివన్నారాయణ,దుట్టా రవి శంకర్,జయతి ప్లేవుడ్ షాప్ అధినేత కట్టా నరేంద్ర కుమార్,అన్నపూర్ణ ఏజెన్సీస్ అధినేత నూలు నరసింహారావు, వై యస్ ఆర్ సి పి మండల పార్టీ అధ్యక్షుడు నక్కా గాంధీ, లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్



సెక్రెటరీ అక్కినేని రాఘవేంద్రరావు,హనుమాన్ జంక్షన్ ఫోటో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చక్రపాణి విజయ్ కుమార్,వేగిరెడ్డి బాలాజి, అన్నం సత్యన్నారాయణ, దుట్టా సీతారాశీబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ దుట్టా రామచంద్రరావు ను కట్టా మోహనరావు వసంత లక్ష్మీ సన్మానించారు. అలాగే సుంకర సుభాష్ చంద్రబోస్ ను వి ఐ పి అధినేతలు మత్తి రాంబాబు, కట్టా పవన్ లు సన్మానించారు.

## మహిళ హక్కుల సాధనకు సావిత్రిబాయి పూలే విశేష కృషి చేశారు- బూరుబోయిన శ్రీనివాసరావు.



**కైకలూరు జనవరి 3 (వార్తా ప్రభ)** సమాజంలో అసమానతల నిర్మూలన కోసం అలుపెరగని పోరాటం చేసి, మహిళా హక్కుల సాధనకు విశేష కృషి చేసిన మహాత్మ సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు నాయకులు ఘన నివాళులు అర్పించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ నాయకుడు బూరుబోయిన శ్రీనివాసరావు( బి ఎస్ ఆర్), రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి పూల రాజి, గంగునేని వరప్రసాద్, జక్కుల విజయ్ కుమార్ తదితర ఎన్డీఏ నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా, సమాజ సంస్కర్తగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. లింగ వివక్ష, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతూ మహిళల హక్కులు, విద్యా హక్కుల కోసం ఆమె చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎన్జిఓస్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు గా మూడవసారి ఎన్నిక



**జగ్గయ్యపేట జనవరి 3 (వార్తప్రభ)** ఏపీఎన్జిఓస్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గా రాటకొండ శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం విజయవాడ ఏపీఎన్జిఓస్ అసోసియేషన్ భవనం లో ఎన్టీఆర్ జిల్లా ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీనివాసరావు ఎన్టీఆర్ జిల్లా విఆర్ఓ అసోసియేషన్ అధ్యక్షులు గా మరియి రాష్ట్ర విఆర్ఓ అసోసియేషన్ సహాఅధ్యక్షులు గా కొనసాగుతున్నారు. శ్రీనివాసరావు ఎన్నికపట్ల జేఏసీ చైర్మన్ ఏపీఎన్జిఓస్ రాష్ట్రఅధ్యక్షులు ఏ. విద్యాసాగర్ మరియు ప్రధానకార్యదర్శి డీవీ రమణ జగ్గయ్యపేట తాలూకా అధ్యక్షులు ఏ. కుమార్ మరియు కార్యదర్శి టి. బాబురావు మండల వి ఆర్ ఓ సంఘం నాయకులు ఎస్కె హుస్సేన్ కార్యదర్శి బి. లక్ష్మణ తో పాటు పలువురు అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమం కు జగ్గయ్యపేట, నందిగామ నుండి పెద్ద ఎత్తున ఉద్యోగులు హాజరయ్యారు.

## భీమవరం గ్రామంలో పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**వత్సవాయి జనవరి 3 (వార్తప్రభ)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా, జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి మండలం, భీమవరం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి కీలకమైన పనులకు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శంకుస్థాపనలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. వీటితో గ్రామంలోని అంతర్గత రహదారులు మరింత మెరుగుపడి, ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి రానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా, పశుపోషణకు ఎంతో ఉపయోగకరంగా ఉండేలా రూ.4 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు గోకులం షెడ్డులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. పల్లె పండుగ 2.0 వంటి కార్యక్రమాల ద్వారా గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని, రైతులు, పశుపాలకులకు మేలు చేకూరేలా ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, భీమవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మరమ్మతులు కారణం గామంచి నీటి సరఫరా అంతరాయం



**జగ్గయ్యపేట జనవరి 3 (వార్తప్రభ)** మరమ్మతులు కారణం గామంచి నీటి సరఫరా అంతరాయం కలుగుతుందని మున్సిపల్ అధికారులు తెలియజేశారు. జనవరి 5 సోమవారం, జనవరి 6 మంగళవారం రెండు రోజులు 40 ఏచ్ పి మెయిన్ పంపింగ్ లైన్ మరమ్మతులు కారణం గా పట్టణములోని ఈ దిగువ తెల్పిన వార్డ్ ల యందు మంచి నీటి సరఫరా అంతరాయం కలుగుతుందని .వాటిలోడీవీర్ నగర్, డాంగే నగర్, కాకాని నగర్, వై వై కాలనీ, చింతల తోపు, ఆర్టీసీ కాలనీ, వెంకటగిరి గుట్ట, సీతరామాపురం, మునిసిపల్ ఆఫీస్ రోడ్, రంగు బజార్, అయ్యప్ప నగర్, సత్యనారాయణ పురం, తోట బజార్, మిట్ట గూడెం, నకశి బజార్, చెరుకూరి బజార్, ఇసుక వాగు రోడ్, క్రిస్టియన్ పేట కర్ల గూడెం, డాశీగ్ మిల్ రోడ్, యర్ర కాలవ కట్ట, మిట్టగూడెం (బుస్టర్ ), శాంతి నగర్, విష్ణు ప్రియ నగర్, టీవీఎస్ షో రూ బ్యాక్ సైడ్, యాదవ బజార్ ( కమల సెంటర్ ) ఏరియా ల యందు మంచి నీటి సరఫరా కు అంతరాయం కలుగునని, కావున పట్టణ ప్రజలు నీటిని పొదుపు గా ఉపయోగించుకొని పురపాలక సంఘం వారికి సహకరించగలరని. మంచి నీరు అత్యవసరం అయిన వారు పురపాలక సంఘ వాటర్ ట్యాంక్ కొరకునరసింహా: 9505165605, బషీర్ : 8142863944, నిఖిల్ : 9347786186 నెంబర్లపై సంప్రదించాలని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు.

## పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులకు గొప్ప వరం



**విస్సన్నపేట జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీ కార్యక్రమం ద్వారా పాఠశాలల అభివృద్ధికి లక్షలాది రూపాయలు ల్యాబ్ లు, ఆట స్థలాలు, భవనాల నిర్మాణం, డిజిటల్ లైబ్రరీ తదితరాలను అందించడం జరుగుతుంది. విస్సన్నపేట మండలానికి విస్సన్నపేట జిల్లా పరిషత్ హై స్కూల్, నరసాపురం ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలకు నిధులు మంజూరు చేయడం సర్వత్రా తెలిసిందే. విస్సన్నపేట జిల్లా పరిషత్ హై స్కూల్ 9వ తరగతి విద్యార్థులకు విజ్ఞాన యాత్ర కార్యక్రమానికి పీఎం శ్రీ పథకం నిధులు విడుదల చేయటం తో కొండపల్లి ఖిల్లా అమరావతి ప్రాంతాలకు 93 మంది విద్యార్థినీ విద్యార్థులను హై స్కూల్ హెచ్ఎం రంగా శోభారాణి, ఉపాధ్యాయ బృందం సంయుక్తంగా ఏపీఎస్ఆర్టీసీ బస్సుల ద్వారా తీసుకువెళ్లి అక్కడ వింతలు విశేషాలు వారికి తెలియజేశారు.

## ఘనంగా ఎఐసిసి జిల్లా నాయకుల వార్షిక సమావేశం



**కాకినాడ జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఎఐసిసి) జిల్లా నాయకుల వార్షిక సమావేశం శనివారం చీడిగ బైబిల్ మిషన్ స్వస్థత శాల ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రైమో జుహానీ హోలోనెన్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు జోసెఫ్ బెన్నీ హాజరై సమావేశానికి ముఖ్య అతిధులుగా హాజరై ఈ ఎఐసిసి కాకినాడ జిల్లా కమిటీ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. రానున్న రోజులలో మరింత సమర్ధవంతంగా పనిచేయాలని కోరారు. సమావేశంలో ఎఐసిసి కాకినాడ జిల్లా అధ్యక్షులు రిక్కీ గూటం, మాట్లడుతూ జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి మేరకు బీసీ,ఎస్సీ హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎఐసిసి సహకరించాలని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ల స్టీఫెన్ ఆనంద్ ఎఐసిసి కాకినాడ జిల్లా వార్షిక కార్యకలాపాల నివేదికను సభకు సమర్పించారు. జిల్లా ట్రెజరర్ రెవ. స్యామ్యూల్ జోసెఫ్ దేవుని వాక్యాన్ని అందిస్తూ సమాజంలోని పేదలు, అవసరమైన వారికి సేవ చేయడంలో యేసుక్రీస్తు మార్గాన్ని అనుసరించాలని సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారందరికి చక్కటి ఆతిధ్యాన్ని అందించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులుశజ్ఞాన సుధీర్,జోయల్ రాజు,ప్రవీన్ బెన్ని, సుమలత, క్వీనీ,మెజస్ బెన్ని, కృపావరం,నాతాన్, ప్రశాంత్,జాషువా గిరి,ఎఐసిసి జిల్లా రీజనల్ అధ్యక్షులు శ్రీ చార్ల్స్,కె. ప్రకాశ్, డి.ఫిలిప్, మధుబాబు,జాన్ ఆనంద్,వి. జాన్,ఐ. సుదర్శన్ మరియు రీజనల్ సభ్యులు, మండల స్థాయి నాయకులు,జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యల్.బి.ఆర్.సి.ఇ లో ల్యాబ్ ప్రారంభం



**మైలవరం:జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం AICTE-IDEA ల్యాబ్ ను రవి వర్మ దాట్ల కన్సల్టింగ్ అండ్ పెన్నట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ,హైదరాబాద్ కాలేజీ కో-ఫౌండర్ అండ్ హానరరీ ఛైర్మన్ లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి, చైర్మన్ లకిరెడ్డి ప్రసాద రెడ్డి, కాలేజీ మానేజ్మెంట్ ట్రస్టీ డా.లకిరెడ్డి హనిమి రెడ్డి, కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు,వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి లతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఐడియా ల్యాబ్ అనేది విద్యార్థులు, అధ్యాపకులలో సృజనాత్మకతను,ఆవిష్కరణలు, వ్యవస్థాపకత ను పెంపొందించేందుకు రూపొందించబడిన కేంద్రం అన్నారు. ఇది ఆలోచనలను నిజ జీవిత నమూనాలుగా మార్చడానికి 3ఐ ప్రింటర్లు, లేజర్ కట్టర్లు వంటి అధునాతన టూల్స్ అందిస్తుందనీ, 24/7 అందుబాటులో ఉంటూ, థియరీతో పాటు ప్రాక్టికల్ అనుభవాన్ని, మెంటర్షిప్ అందించి, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా సాంకేతికతను చేరువ చేస్తుందని తెలిపారు. విద్యార్థి దశలోనే ఉద్యోగ అవకాశాలకు అనుగుణంగా కావల్సిన శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవాలని అన్ని అంశాల యందు నైపుణ్యతను మెరుగుపర్చుకోవాలని విద్యార్థులు అధ్యాపకులను కోరారు. ఈ కార్యక్రమానికి వివిధ విభాగాధిపతులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ కేశినేని (చిన్ని) శివనాథ్ ని కలిసిన మండల పార్టీ అధ్యక్షుడు రాయల సుబ్బారావు



**విస్సన్నపేట జనవరి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలో రైతు బజార్ ఏర్పాటు చేయాలని విస్సన్నపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్( చిన్ని) కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు మాగంటి సత్యనారాయణ చౌదరి పాల్గొన్నారు.